REGD. NO. M. 3152 ప్రతి 3 అణాలు ESDT. 1930

# జమీన్ రైతు

సంపుటి — 23
సంచిక — 23
★
8—6—51
శుక్రవారం

మేనేజింగు ఎడిటరు: నెల్లూరు వెంకట్రామానాయుడు. ★ నెల్లూరు ★ సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి

# పగలు కాంగ్రెస్: రాత్రి ప్రజాపార్టీ!

## ప్రకాశంగారి మంత్రివర్గ వ్యతిరేక వుద్యమానికి ప్రజాపార్టీవేదిక తగినట్టుగా కుదిరింది!

కృష్ణ, గోదావరులు ఎక్కడైనా కలియడం సంభవిస్తే అది బంగాళాఖాతంలోనే. కాని ప్రజల సమస్యలను వీక్షించటంలో ప్రజాపార్టీ, ప్రదేశ్ కాంగ్రెసు దృక్పథాలు కలిసేందుకు ఆవిధమైనమార్గంకూడా కనపడదు. ప్రదేశ్ కాంగ్రెసు ప్రభుత్వానికి వంతపాడడంవరకే తనపని అనుకున్నట్టుగా వ్యవహరించడం "జమీన్ రైతు" పాఠకులకు తెల్సిన విషయమే.

ఇక ఈవారంలో జరిగిన ప్రజాపార్టీ కార్యవర్గం ఈ దృక్పథానికి పూర్తిగా వ్యతిరేకమైన పద్ధతి అవలంభించింది. ప్రభుత్వాగడాలను తీవ్రంగా ఖండించడమే తన కార్యక్రమమైనట్టు కనపడుతుంది.

ముఖ్యతీర్మానమయిన ఆంధ్రరాష్ట్రతీర్మానం. విశాలాంధ్ర నిర్మాణం యీవిషయాన్నే రుజువుచేస్తోంది. ఆంధ్రరాష్ట్రం నిర్మాణంకాకపోవడానికి - పార్టీషను కమిటీ రిపోర్టు ప్రకారం కూడా - నేనే కారణమని, సర్వాంగ సుందరమైనది బలిష్టమైనదిగా కాక వ్యతిరేక ప్రాయమైన యీ రాష్ట్ర నిర్మాణంకాకపోవడమే మేలని అన్న ప్రకాశంగారు, వారికి వంతపాడిన రంగాగారు నేడు ప్రజాపార్టీ ప్లాటుఫారముపైనుండి ఆంధ్రరాష్ట్రనిర్మాణం చేసేందుకు యిచ్చారన్న రంగాగారి సవరణను అంగీకరించక పోయినందుకు ప్రకాశం ప్రభుత్వము వల్ల అసంతృప్తిని వెల్లడించారు. ప్రజాపార్టీ సహకారమువుంటుందని, ప్రజలనే ప్రశ్నించి, రాష్ట్రము సంపాదించుకోవచ్చని పలుకుతున్నారు. నిజంగా యిది ప్రకాశంగారి నాయకత్వమే కార్యక్రమం కున్న. ఇంతకూ ప్రజాపార్టీ ఏంచేయబోతుందో చెప్పలేదు. ప్రజలు సంపాదించుకుంటే రాజ్యమేలుతుందేమో? మద్రాసు మంత్రి ఆంధ్రులకేనని రాష్ట్రనిర్మాణ సమస్య మెండటికి తీసుకొచ్చేట్టువుంది. కంట్రోల్సు తీర్మానం కూడా ప్రభుత్వమును విమర్శించుటకు పూనుకున్నదే పులిచింతల ప్రాజెక్టుకూడా ఓటో.

విజయవాడ, విశాఖపట్టణం, రాయలసీమ అఫీసుల ఉపహారాగాని మూడు తీర్మానాలు

— తరువాయి 12 వ పేజీలో

### తెన్నేటి వ్యక్తిగత హోదాతోనే పోటీచేస్తాడా?

విశాఖ పై ఎలక్షనులో తెన్నేటి విశ్వనాథం ప్రజాపార్టీ అభ్యర్థిగా నిలబడబోవడం లేదని, యిండిపెండెంటుగా నిలబడగలనని, అందుచేత ప్రజాపార్టీ సమావేశం విశాఖ పట్టణంలో జరుపవలసిన అవసరం లేదన్నాడని తెలియచేసాడంటారు.

అందుకే ప్రజాపార్టీ ప్రకాశంగారి ప్రజాస్వామిక సూత్రాల ప్రకారం అభ్యర్థిని నిలబెట్టే అధికారం ప్రకాశంగారికే వదిలిందట!

కాంగ్రెసుమాత్రం పోటీ పెట్టడం నిశ్చయమట. సోషలిస్టుకూడా ఒకరుంటారేమో!

ఏమైనా ప్రకాశంగారుమాత్రం 9 వ తేదీకి విశాఖ పోతున్నారు. తెన్నేటిని ఒప్పిస్తారా?

## కృష్ణజిల్లా వింత రాజకీయాలు

పగలు కాంగ్రెసు, రాత్రి ప్రజా పార్టీ, బయటకు కాంగ్రెసు లోపల ప్రజాపార్టీ - ఇదీ వరస ముఖ్యంగా పశ్చిమకృష్ణా జిల్లాలో రాజకీయాల తీరంతే అభివర్ణించాలంటే!

రంగా, ప్రకాశంగార్లు కాంగ్రెస్ నుండి చీలి ప్రజాపార్టీ స్థాపించిన నాటినుండి యీమార్పు కన్పడింది. ఇంతకూ కారణం పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెసు నాయకులు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుని ఎన్నికలో రంగాగారిని తేవరక్తుగా బలపరచకపోవడం, అందుచేత రంగాగారు ఓడిపోవడంతో ఆ నాయకులు వారు ఓటు చేయలేదనేభావం కలుగుటకు అవకాశమివ్వడం జరిగాయి. కృష్ణాజిల్లాలో రంగాగారి పర్యటన సందర్భంలో ఆయన, వారి అనుచరులు యీ విషయంలో యీ అభిప్రాయమునే అవకాశాన్నిబట్టి అంతరంగికంగాగాని బహిరంగంగాగాని వ్యక్తీకరించడం జరిగిందట.

ఈ ప్రచారంతో కొందరి కార్యకర్తలకు జిల్లాలోగల యీ వాతావరణమును వినియోగించుకొని నాయకత్వం పొందాలనే ఆశ. అసలా

— తరువాయి 12 వ పేజీలో

## ప్రకాశంపంతుల ప్రజాపార్టీలో రంగాగారెంతకాలముంటారు?

రాయలసీమలో కొన్ని ప్రాంతాలలో రంగాగారు, ప్రకాశంగారు కలిసి పర్యటన చేయడంలో ప్రకాశంగారు రంగాగారిని తనతో సమానమయిన నాయకుడనే గౌరవము యివ్వకుండా పూర్వం విభేదాలుమార్చి పెట్టాడాడని, విజయవాడలో ట్రిబెల్సన్ బంగళాలో జరిగిన యిష్టాగోష్టిసమావేశంలో రంగాగారు ప్రకాశంగారి ధోరణికి అక్షేపణ తెలిపారని ఆ సమావేశానికి హాజరయినవారు కొందరంటున్నారు. ప్రకాశంగారు సహజ ఆంధ్రకేసరి గాంభీర్యంతో హుంకరించి గద్దించే సమాధానంగా చెప్పారట.

మహాపురుషు ఎవరో చెప్పాడు ఒకఒరలో రెండుకత్తులు ఇమడవని. నిజంకూడా అంతే కదా!

ఇంతకూ ఎలక్షన్లయి ప్రజాపార్టీ అభ్యర్థుల విజయములు లెక్కపెట్టుకోవచ్చేవరకే, రంగాగారికి ప్రకాశంగారికి యీ చిన్న చిన్న అభిప్రాయభేదాలన్నీ అభూతాలుగా మారుతాయా అని సంశయించేవారు లేకపోలేదు. పోతే అంతవరకు యీ చిల్లిపడకలో ప్రయాణంచేయక తప్పదుకూడా. కాని రంగాగారిని నాయకుడుగా పరిగణించకపోవడంకూడా పొరపాటే కదా ఎంతగా ప్రకాశంగారినికాక యింకొకరితో నేడు రంగాగారు పనిచేయడానికి అవకాశం లేకపోయినా!

ఈ పర్యటనలలోనే గుంటూరుజిల్లాలో రంగాగారి అనుచరులనుకొనేవారికి, ప్రకాశంగారి అనుచరులకు జిల్లా ప్రజాపార్టీ కార్య

— తరువాయి 12 వ పేజీలో

## గుండె నిబ్బరంగల కాంగ్రెస్ మంత్రి

ఇన్ని రాష్ట్రాలలో కాంగ్రెస్ మంత్రులున్నారుగాని, బొంబాయి హోంమంత్రి మొరార్జీ దేశాయివలె ప్రఖ్యాతిగాంచినవారులేరు. రాజకీయ ప్రత్యర్థుల దూషణలకు అంతగా గురైనవారూ అగపడరు ఏమో!

ఆయన అంతటి వున్నతస్థాయి నందుకోడానికి ఆయనకున్న మంచిగుణాలేగాక, ఆయనశాఖ నిర్దిష్టంగా, ప్రతిభావంతంగా నిర్వహింపబడడమే కారణం. అందువల్లే బొంబాయిలో ఆయన లేనికార్యం ఏదైనా పుట్టలేని వస్తువుగా పరిగణిస్తారు.

అంతటి ధీమాగలవ్యక్తిగనుకనే, గుజరాత్‌లో ఏ నియోజకవర్గంలో నైనా ధంకా బజాయించి గెలువగలనని ఆయన ప్రకటించాడు. పుష్పహారాలతో మరొక నియోజకవర్గానికి ఆహ్వానించినా, తానుమాత్రం తన నియోజకవర్గంలోనే పోటీచేసి విజయం పొందగలనని, తన ప్రత్యర్థికి డిపాజిట్ కూడా రాదని ఆయన ప్రకటించాడు.

కాంగ్రెస్‌లో యీమాత్రం మనోనిబ్బరంగల మంత్రివుండడం అదృష్టమే!

**ఎద్దులు - కోడెలు ఏలము వేయబడును**

14-6-51 తేది పడుగుపాడు S. R. A. టాకీసుకు ఉత్తరం మాగాణి భూములలో మధ్యాహ్నం మొదలు 3 గంటలకు దుక్కిటెద్దులు — బండి కోడెలు — ఎద్దులు — (సుమారు - జతలు 60) విడివిడిగా రొక్కం కొనువారు దొరికితే తప్ప యీ లోటు ప్రత్యేకముగా విక్రయించబడవు.

— యరగాటుపల్లె జోగిరెడ్డి - చెర్లోపాలెం.

## చిన్న కథ

# గ్రామోద్ధరణ

పులుగుండ్ల రామకృష్ణయ్య

టంగ్, టంగ్, టంగ్, టంగ్‌మని బడి గంట నిజబడ్తోంది. ఆ బడి లేబర్ డిపార్టు మెంటువారిది. రామాపురం పూరిగుడిసెల్లోవుండే పేదవాళ్ల బిడ్డలు చదువుకోటానికి గవర్నమెంటు ఏర్పాటుచేసిన విద్యాలయం అది. ఆ బడికొచ్చే బిడ్డలగతి స్థితియేలావుంటో, అలాగే వుంది ఆబడిస్థితికూడాను, తైల సంస్కారం లేకుండా యీ బిడ్డల జుట్లు ఎట్లారేగి, చిర్రపారి, ఎగుడు దిగుడుగావున్నవో, అట్లాగే, ఆ స్కూలు పైకప్పు కొంత గాలికి ఎగిరిపోయి, మిగత చదలు దినిన్ని, చుట్టూ అడ్డగించినవడి పిల్ల వొంటిమీద గుడ్డల్లాగే చినిగి అతుకులు బొతుకుల్తో ఏలికలు వారికనై, పిల్లల ఒంటికి ఆచ్ఛాదనగా వున్నట్టే ఆబడి, ఆబడి ఆవరణానికి నిమిత్తమాత్రం అడ్డగింపు. ఈ గర్భదరిద్రుల బిడ్డలు పూరిలో ఎండన గాలిన తిరిగి, ఆకుక్కొ అని చెమటపట్టి ఒకపక్క ఉప్పుపేలి ఇంకోపక్క ఒంటిమీద మట్టి చెమటతో కారి, నల్లగా చారలుబడివున్నట్టే, ఆబడి గోడలు మాసి, చారలుబడి, ఒకపక్క, ఉప్పురుసిపోయి యింకోపక్క, కనకట్టలేగాక శిథిలమైవచ్చే దుర్గంధం బడినుంచి వెలుపలికి కొడ్తూంటుంది.

ఈ బిడ్డల తలిదండ్రులు ఊళ్లోకసర్వం అడుక్కొంటూ బ్రతుకుతూంటె, బడిపంతులు మాత్రం అడుక్కోలేదుగాని, కూటికి జరగక్నాడు ఊళ్లో చేబదుళ్లు తీసుకొంటాడు సమయానికి చెల్లించలేడు టౌనులో కొడుకులు హైస్కూల్లో చదువుకొంటున్నారని, కూతుర్లు ఎదిగి పెళ్ళికి సిద్ధంగావున్నారని, వాళ్లకు పెళ్ళిళ్ళు చేయాలని, అడుక్కొంటాడు. అంతే— కాని, వాళ్ళకు వీరికీ తేడా ఏమిటంటే బడిపంతుల్ని జేబుల్లో చూడవచ్చుందవు.

ఆ విద్యాలయంలో, పుట్టు దరిద్రులలో పెదరయిన, పేరయ్య 10 మంది బిడ్డల్లో, ముగ్గురు, రమణమ్మ, ఆదెమ్మ, వీరయ్య చదువుకొంటున్నారు.

ఆ గ్రామంలోనే ఓ పెద్ద రైతు కమతంలో సేద్యగాడుగ వున్నాడు పేరయ్య. ఆ రైతు 400 యకరాలుగల ఆసామి. ఆయనదగ్గరే పేరయ్య నాయనగూడ సేద్యగాడుగ 20 ఏండ్లు గడిపాడు. ఆసామికి కష్టం చేసి చేసి మిగుల్చు కొన్నది అరిగిన ఎముకలు, కరిగిన కండలు ముడతలుబడి, మానివకరీరం నెరిసిపోయిన జుట్టు ఇప్పుడు కళ్ళు కనపడవు. చెవులు వినబడవు. ఎవరో, యీ వృద్ధుణ్ణిఎరిగి నాయన హెచ్చరించుకొని "ఏం; కోటయ్యా కళ్ళు చెవులు రెండు పోయినాయే" అని అంటే కోటయ్య దగ్గుత్తికతో "అయ్యా మావాళ్ళ కష్టాలు చూడలేక కళ్ళు, యినలేక చెవులు, రెండుపోయినాయి. ప్రాణంమాత్రంబోలా అయ్యా" అని కన్నీర్లు పెట్టుకున్నాడు ముసలోడు. అంతకు ముందు పేరయ్య కుటుంబానికి ఒక యకరా స్వంతఆస్తికూడ వుండేది. పేరయ్యనాయన తన కుటుంబీకులను పోషించడానికి అయిన అప్పు లకుగా దానాపు 30 ఏండ్లనాడు ఆ పెద్దరెడ్డి గారికే విక్రయించాడు. ఇప్పుడాభూమినే పేరయ్య యకరాకు రెండుపుట్లు పండించి పెడ్తూన్నాడు, రైతు పేదయితే భూమికూడా పేదే, ఇప్పుడో...

కొన్నాళ్ళు పేరయ్య కుటుంబీకులు స్వంత సేద్యగాళ్ళు, తర్వాత పాలిగాళ్ళు, తర్వాత కూలివాళ్ళు, ఇప్పుడు బిచ్చగాళ్ళు. ఈ పేరయ్యకుకూడా యీతరకున ఆ హాంపి రాయటం తప్పిందికాదు.

పేరయ్యకు 6 నెల క్రితం పక్షవాతరోగం తగిలింది. మూలపడ్డాడు. జబ్బుపడేదానికి ముందు, పూటగడవకన్నాడు అదనంగా అప్పడప్పుడు తీసుకొన్న గింజలకు వాము కట్టుకొని, పుట్టి రు 350 చొప్పున ఖరీదుకట్టి సవత్సరం క్రిందట రు 120-0-0 లకు నూటికి రు 1-8-0 లెక్కను వడ్డీతో ప్రోనోటు తిప్పి రాయించుకొన్నాడు ఆసామి; అంతేగాక ఆసంవత్సరం పెట్టుబడి పన్నెండుతూముల వడ్లలో, అధనంగా పట్టుబడి పట్టిన 8 తూములు వడ్లను, ఇరగోసుకొని, మిగత 4 తూముల వడ్లను తూము 10/- లెక్కను (కంట్రోలు వెల) 40-0-0 ప్రోనోటుగాకి చెల్లువేసుకొన్నాడు పాలాభన్న లెక్కలు చూసుకొంటె ఆసామికి మిగులు నాకరికి తగులుబడి.

పేరయ్య జబ్బుపడేనాటికే 4 తూముల అదనంగా జీతంగాక తెచ్చుకొనితిన్నాడు. ఇచ్చేజీతంలో తరుగ తాలుపోను కొలిస్తే కానా తరుగుకూడ్తుంది. ఇట్లాదిసేవాళ్ళు చిన్నా పెద్ద కలసి 10 మంది.

ఇక భార్యవుంటే చూలింతగ, బాలింతగ, కొన్నాళ్లు, సేద్యంపనులు జరగనికాలంలోను అర్జనలేక పస్తున్నరోజులుగాక, మిగతరోజుల్లో తెచ్చుకొనే కూలిగింజలు సరాసరిన 360 రోజులకు లెక్కచూస్తే, ఇప్పుడుయిచ్చే జీతంకంటే మూడు రెట్లు తక్కువ. మంత్రులు పుపవాసాలు వుండమనకముందే, వీళ్ళు ఉపవాసాలుండి గవర్నమెంటుతో సహకరిస్తున్నారు. ఇలాగే ప్రతిసేద్యగాడి కుటుంబీకులగతి,

పేరయ్య జబ్బుపడ్డ తర్వాత జీతంయివ్వటం ఆపేశాడు ఆసామి లెక్కలాడ్తే సేద్యకాడేని. పైన అప్పుబడ్డవడ్లకు తరువు పాలాభనురకు దాకిరిచేస్తేనే పెట్టుబడి గింజలు లెక్కకొచ్చేది.

రోగానికి మందుకోసం కంచంచెంబు చరవ అమ్మి మందుతిన్నాడు. కుదరలేదు. భార్య భర్త ఉభయులు ఆర్జించేరోజుల్లోనే కూటికి ఆరదట్లయితే ఇప్పుడు పస్తేగతయింది. ఒక్క పేరయ్యభార్య నరసమ్మ ఆర్జనమీద ఆధారపడి వుంది కుటుంబమంతా. ముసలోడు తన కడుపుకూటాను కవళందెచ్చుకొని మిగిల్చి పిల్లకాయలకు పెడ్తున్నాడు, కూటికేయిటుంటె గుడ్డగతి? ఆకాశం దుప్పటిని అందరూ పంచుకొని, కప్పుకొంటున్నారు. ప్రాణానికి కూడులేదు మానానికి గుడ్డలేదు.

పేరయ్య సంపాదించేరోజుల్లో ఓపూట పస్తువున్నా ఇంకోపూటైనా తింటూ బడికెళ్ళే వాళ్ళు పిల్లకాయలు. పేరయ్య మూలబడ్డనాటునుంచి యీ పిల్లకాయలు కవళందెచ్చి ఇంటి ల్లిపాదిని పోషిస్తున్నారు.

ఒకపూట బడికిపోతే ఇంకోపూటనాగా. అట్లాగే యీపిల్లలు వెనకబడ్డ పాఠాల్ను చదివి తోటిపిల్లకాయల్తో కలుసుకొంటున్నారు. తరతరాలుగ ఎండన గాలిన అల్లాడి గుండెలు మరగొట్టుకొని మిగిల్చింది ఏమీలేదని పోనీ చదువుకొని పిల్లవాళ్ళయినాపైనా నీడపట్టునవుండి తింటారని పేరయ్య ఆశ. పాపం. మనోభావాలు కూన్యం.

ఒక వారంరోజు ఒకపలక ఒకపూటకూడు యిచ్చి [illegible] లేకపోలేదు. యీజాత్యం బ్రతుకు గవర్నమెంటువారి దర్యాప్తుపడ్డ చురల హాటు. అనుబ్రవులంటే రోగుల పాలి సాలని పదాలు మందులు తక్కువ - అంతే. అన్ని కొరతల్యాయి. చెప్పుకోడానికి అయినా

## విజ్ఞాన కిరణాలు

### హృదయకోశం కవాటానికి శస్త్ర చికిత్స

★

అమెరికాలో ప్రతి సంవత్సరం 50,000 మంది పిల్లలు కీళ్లజ్వరంవల్ల బాధపడుతున్నారు. ఈ జ్వరంవల్ల హృదయకోశం కవాటానికి అడ్డుగా కండరంపెరిగి రక్తప్రవాహానికి ఆటంకమేర్పడుతుంది. ఇట్లా కొంతకాలం సాగితే అసలు ప్రాణానికే ముప్పువస్తుంది. ఈ ముప్పునుండి రక్షించుటకు అమెరికా శాస్త్రజ్ఞులు ఆ కండరాన్ని శస్త్రచికిత్సద్వారా తొలగించే ఉపాయం కనిపెట్టారు.

హృదయకోశం కవాటంలో యీ కండరం పెరగటంవల్ల రక్తం వెనక్కు తిన్నగుతుంది. దీనివల్ల హృదయకోశం తన పనిని సరిగా నిర్వర్తించజాలదు. కీళ్ల జ్వరం హెచ్చినకొలది శరీరంలో రక్త ప్రసారం తగ్గుతుంది. రక్తప్రసారం తక్కువైనకొలదీ హృదయకోశంలోకి తగిన రక్తం చేరదు. వున్నరక్తాన్ని బయటకు పంపుటకు గుండె ఎక్కువ శ్రమపడవలసి వస్తుంది. ఈ క్రమేణ గుండెపోటు క్రిందకు పరిణామం చెంది ప్రాణాపాయం కల్గిస్తుంది.

ఈ కండరానికి శస్త్రచికిత్స 1½ గంటల కాలం పడుతుందట. ఒకసారి శస్త్రచికిత్స జరిగి, తిరుగా పెరిగితే దానిస్థానే ప్లాస్టిక్‌తో తయారుచేసిన కవాటాన్ని అమర్చుతారట. దానివల్ల హృదయకోశం నిరభ్యంతరంగా పనిచేస్తుందగలదని అల్బనీ మెడికల్ కాలేజీలోని వైద్య శాస్త్రజ్ఞులు చెప్తున్నారట. ఇది యిప్పటికి జంతువుల హృదయకోశానికి మాత్రం అమర్చబడిందట. ఇది ఎంత కాలం పనిచేయగలదో చూచి తర్వాత మానవులపై ప్రయోగిస్తారు.

ఎవరోచేస్తున్నట్టు కనపడ్డం. దుక్కాళ గుండాగ్ని యితో తీసుకుంటున్నట్టు.

మళ్ళీ రెండో సారి బడిగంటకొట్టారు. ముందురోజు కవళానికి పోయినందువల్ల, బడికి పోలేదు రమణమ్మ, ఆదెమ్మ, చిన్న ఆకిగపోయి పాఠం వల్లెవేస్తుంది రమణమ్మ, ఊళ్ళోనుంచి పిల్లకాయలంతా బడికి బయలుదేరారు. కలవారి బిడ్డలు తలదువ్వుకొని పూలుపెట్టుకొని మంచి గుడ్డలు కట్టుకొని వస్తూంటే బీదోళ్ళ బిడ్డలు తాల్చుకోపోయిన తలలతో పాలుకుకంపుకొట్టే ఏలికలతో వస్తున్నారు. అట్లాళ్ళోతోట్టే ఎలిమెంటరీ స్కూలుకూడావుంది. ఆ స్కూలు పేరయ్య కొడుకు వీరయ్య 6 క్లాసు చదువుతున్నాడు. రమణమ్మ బడిగంట అయ్యేలోగా పాఠం రాచేసింది. ఇక బయలు దేరబోతూంది.

ఇంతలోనే తల్లి నరసమ్మ తనకు ఎవరో కూలిగింజలియ్యాలని అడగనుటోనే, వాళ్లు లెక్కచూచి, ఇంకా నరసమ్మ అదనంగా యిద్దరు మనుష్యుల కూలి ఎత్తుకొనిపోయిందని ఇక యివ్వటానికి వీల్లేదని చెప్తే ఆమాట నెత్తిపై వేసుకొనివస్తుంది.

రమణమ్మ బడికిపోతే కుటుంబం గడిచేది "ఎవమ్మా అమ్మ కవళానికిపొమ్మంటే నీవు బడికి పోతుండావే అమ్మే సైతం కవళానికిపోదాం రారు" అని పిలిచింది ఆదెమ్మ. రమణమ్మ బడికిపోవాలని పెంకితనం పట్టింది. రమ్మని ఒకరు రాను బడికిపోవాలని ఇంకోరువాదాడు

—తరువాత 11వ పేజీలో


కామినియా నూనె (రిజిష్టర్డు)

శిరోజములకు - మెదడుకు అద్భుతమైన శాస్త్రోక్తమగు తలనూనె



వెంట్రుకలు రాలిపోవుటను నివారించును — తలను — మెదడును చల్లబరచి — వెంట్రుకల వేళ్ళను గట్టిపరచును — శిరోజములకు అందమును — కాంతిని కలిగించి సుగంధ పరిమళము వలన మనసునకు సౌఖ్యమును గలిగించి తృప్తికరచును.

ఓటో దిల్ బహార్ [రిజిష్టర్డు]



ఆకర్షణీయమును పరిజాను రంజకము ఈవాసనద్రవ్యమును వాడుకొని మీరు మీ సహవాసుల ఆనందము నొందుడు.

సువాసన కొనసాగుటయందు అసమానప్రఖ్యాతిని చిరకాలమునుండి గడించియున్న యీవాసనద్రవ్యమును కొన్ని చుక్కలు మీ దేహములపై చల్లుకొనినతో చుట్టుపక్కలగల్ల మనుష్యులు మనోహరవాసన పొందగలరు.

అన్ని ప్రసిద్ధమైన అత్యుత్తమమైన షాపులలో,

8213V :- Anglo-Indian Drug & Chemical Co., BOMBAY

# మార్కెటింగ్ సొసైటీలకు ప్రభుత్వం సబ్సిడీ ఇవ్వాలి

## కోఆపరేటివ్ మార్కెటింగు

వ్యవసాయ విక్రయవిధానాన్ని, సహకార ప్రాతిపదికపై, న్యాయోచితమైన గదువులోగా నిర్మించాలని మేమిదివరకే సూచించియున్నాము. అయితే 'మార్కెటింగు' అనేది ఈ క్రింది విధంగాలతో ఏర్పడివుంది.

(1) అసెంబ్లింగు (చేర్చుట)

(2) స్టోరింగు-(నిలవవుంచుట)

(3) ఫైనాన్సింగు- (ధనసదుపాయం కలిగించుట)

(4) ఇన్సూరు చేయడం

(5) స్టాండర్డైజింగు, అండ్ గ్రేడింగ్ (ప్రమాణాలు ఏర్పరచి రకంవారీగా విభజించడం)

(6) సేలింగ్ (ధరల నిర్ణయం)

(7) రవాణా.

కనుక అవసరమైన పనులకు మాత్రమేర్పాటు కావల్సేట్లు గా గ్రామ లహుకార్థ సంఘాలు, ముఖ్యంగా ఆదిలోనే జాగ్రత్తపడాలి.

కోఆపరేటివ్ మార్కెటింగులో అనేక సదుపాయాలు ఉన్నవి. అవి స్పష్టంగా తెలిసినచో ఉత్పత్తిసమస్యలతో మార్కెటింగుకుగల దగ్గరసంబంధాన్ని రైతులకు సుబోధకమయ్యేటట్లు కోఆపరేటివ్ మార్కెటింగ్ ఉపకరిస్తుందనేది, వాటిలో మిక్కిలి స్పష్టమైన సదుపాయం.

బహుళార్థ సహకారసంఘం సరకులను చేర్చడం మాత్రం జరిపి, చేర్చినవాటిని మార్కెటింగ్ సంఘాలకు అందజేస్తుంది, ఈ మార్కెటింగ్ సొసైటీలు ఉజ్జాయింపుగా 200 గ్రామాల గూర్చిపు ఒకటింటికి ఒకమండీ చొప్పున

ఇదివరకే చెప్పినట్లు ఋణ విక్రయ విధానాలను జతపర్చడంద్వారా కోఆపరేటివ్ మార్కెటింగుకు ఎక్కువగాసౌకర్యం లభిస్తుందేగానీ, కోఆపరేటివ్ బ్యాంకు ఆప్పుతీసుకొన్న రైతును, తన పంటను వేరొక సంస్థ, లేదా వేరొక వ్యక్తికి కాకట్టుపెట్టుకోడానికి అంగీకరించినట్లుయితేకాదు. మిక్కిలి ముఖ్యమైన కేంద్రస్థానాలలో ఒక స్వాధికార పరిపాలిత

> కాంగ్రెస్ వ్యవసాయసంస్కరణ సంఘం నివేదికనుండి నాలుగు అధ్యాయాలు పూర్తయి, అయిదవ అధ్యాయంచివరకు చేరుకున్నాం.
>
> ఈ అయిదవ అధ్యాయంలో వ్యవసాయ ఆర్థికవిధానం, రైతాంగపు ఋణగ్రస్తత, దాని పరిష్కారమార్గం, రైతులకు ఋణసంస్థలు, మొదలగు విషయాలు చర్చించబడ్డాయి. గత రెండువారాలలో రైతుపండించే ఉత్పత్తి విక్రయ సౌకర్యాలనుగూర్చి చర్చించబడింది. ఆ సమస్యపై కడపటివ్యాసంయిది. వచ్చేవారం ఆరవ అధ్యాయం మొదలు పెడదాం.
>
> —సం. జ. రై

ల్యాండ్ కమీషన్ అధిపత్యంక్రింద లైసెన్సుడ్ వేర్ హౌసులు, రీజనల్ అథారిటీలు ఏర్పడితే, రిజర్వుబ్యాంకుకు చెందిన వ్యవసాయ ఋణశాఖవారు గ్రామీణ మార్కెటింగ్ విష




(అంటానమస్) కార్పొరేషన్ యొక్క అధిపత్యంక్రింద లైసెన్సుఇవ్వబడ్డ వేర్ హౌసులకు

యంలో ఉదార వైఖరిని అవలంబించడానికి అవకాశం ఉంటుందని మా విశ్వాసం. లైసెన్సుడ్ వేర్ హౌసులలో ఉంచిన వస్తువులకు సక్రమంగా రసీదులు వ్రాయబడి, వాటిని ల్యాండు కమీషను వారు ప్రాంతీయసంస్థలు ఆకారిటీంచిన తర్వాత, రిజర్వు బ్యాంకుయొక్క వ్యవసాయ ఋణశాఖవారు డిస్కౌంటు చేస్తారు.

సందర్భంలో మేము సిఫారసుచేసిన పంట యిన్సూరెన్సు, పశువుల యిన్సూరెన్సు, ధరల స్థిరీకరణలవల్లనూ, మొత్తం వ్యవసాయ ఆర్థికవిధానాన్ని పునర్నిర్మించడంవల్లనూ వ్యవసాయంలో నష్టభీతిని పోగొట్టవచ్చు.

దీనివల్ల వ్యవసాయ పదార్థాలను విక్రయించే పట్ల కమర్షియల్ బ్యాంకులకు ఇంకా ఎక్కువ శ్రద్ధతీసుకోటం సాధ్యమవుతుంది.

మార్కెటింగ్ అనేది విజ్ఞానంతోటి నిర్వహించవలసిన సాంకేతిక క్రియగనుక, కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీకి సుశిక్షితుడైన నిర్వాహకుని సహకారం అవసరం. కోఆపరేటివ్ ప్లానింగ్ కమిటీవారు సిఫారసు చేసిన రీతిగా ప్రభుత్వం మార్కెటింగు సొసైటీలకు సబ్సిడీ యివ్వాలి. కనీసం మొదటి అయిదేళ్ల పైనా-ఉద్యోగవర్గంయొక్క జీతాలుక్కు-ఎస్టాబ్లిష్‌మెంట్ ఖర్చులలో నూటికి 50 వంతులు లెక్కన మొదటి రెండు సంవత్సరాలకూ, ఆ తర్వాత నిదో సంవత్సరంవరకూ నూటికి 25 వంతులు లెక్కన ఇవ్వవలసివున్నది.

ప్రాసెసింగ్, గ్రేడింగ్, స్టాండర్డయిజింగ్ వీటివల్ల పంటయొక్క విలువ జాస్తిఅవుతుంది. ఈ విషయంలో భారతప్రభుత్వపు అగ్రికల్చరల్ గ్రేడింగ్ డిపార్టుమెంటువారు కొంత కృషి చేస్తున్నారు. వీరు 'అగ్‌మార్కు' అనేది మేలురకాన్ని సూచించే చిహ్నంగా ఏర్పరిచింది.

—తరువాయి 9వ పేజీలో

# రైతుల విక్రయసదుపాయం; కుమరప్ప కమిటీ సూచనలు

2,000 మండీలుగా ఏర్పర్చవచ్చునని కోఆపరేటివ్ ప్లానింగుకమిటీవారి అభిప్రాయం.

వివిధరాష్ట్రాలలో కోఆపరేటివ్ మార్కెటింగ్, కొంతకు కొంత వృద్ధి పొందినట్లు ఈ క్రింది పట్టిక తెలుపుతుంది.


| రాష్ట్రాలు | 1944-45 లో మార్కెటింగు సొసైటీలసంఖ్య | జరిపిన వ్యాపార పరిమాణం. |
|---|---|---|
| అస్సాం | 167 | ... |
| బెంగాలు | 44 | ... |
| బొంబాయి | 161 | 1942-43 సంవత్సరాంతానికి 142 సేల్ సొసైటీలు మొత్తంమీద రు. 281 లక్షల 50 వేల విలువగల విక్రయం జరిపాయి. |
| బీహారు | ... | ... |
| మద్రాసు | 215 | 181 మార్కెటింగ్ సొసైటీలు 1943-44 అంతానికి రు. 9⅓,85,000 విలువగలపంటనువిక్రయం జరిపాయి. |
| సి. పి. | ... | ... |
| ఒరిస్సా | ... | ... |
| పంజాబు | 58 | 37 సొసైటీలు 78 లక్షల విలువగల సరకును 1943-44 సం॥ అంతానికి అమ్మకంజేశాయి |
| యు. పి. | 1954 | ... |

నెలకొల్పాలని కోఆపరేటివ్ ప్లానింగ్ కమిటీవారు చేసిన సిఫారసును మేము అంగీకరిస్తున్నాం. మద్రాసు ప్రభుత్వం, లైసెన్సుడ్ వేర్ హౌసుల నిర్మాణంపట్ల శ్రద్ధతీసుకోడం, బొంబాయి ప్రభుత్వం దానికి అవసరమైన శాసనాన్ని ఏర్పర్చడం ముదావహమైన విషయాలు ఈ వేర్ హౌసుల నిర్మాణఖర్చులు యావత్తు ప్రభుత్వమే భరించాలని కోఆపరేటివ్ ప్లానింగు కమిటీవారిచ్చిన సిఫారసును మేము ఒప్పుకొన్నాం:

### మార్కెటింగ్ ఫైనాన్సు

ఈ లైసెన్సుడ్ వేర్ హౌసుల నిర్మాణంవల్ల మార్కెటింగ్ సంబంధమైన ఒక పెద్దసమస్య-మార్కెటింగు ఫైనాన్సు-పరిష్కారమవుతుంది. రిజర్వుబ్యాంకుకు చెందిన వ్యవసాయఋణశాఖవారు, రిజర్వుబ్యాంకుచట్టంలోని 17 వ సెక్షను క్రింద వ్యవసాయ బిల్లులమీద డిస్కౌంట్లు ద్వారా కావలసినంత మార్కెటింగు ఫైనాన్సును ఇవ్వగలిగేవారు. ఏ కారణంచేతనైతేనేమి, రిజర్వుబ్యాంకు రైతుల అవసరాలను తీర్చింది కాదు. గ్రామీణ మార్కెటింగు ఫైనాన్సుకు చెందిన నేషనల్ ప్లానింగు కమిటీవారు-'రిజర్వుబ్యాంకు అనుసరించినవైఖరి దేశంలో కొంత వాద ప్రతివాదాలను లేపింది. ఆ వైఖరి అనుచితమైన కన్సర్వేటివ్ దృక్పథంనుండి ప్రభవించినదని ప్రజలుభావించగలరు' - అని విమర్శించడం సమంజసమేనని మా అభిప్రాయం


శుభ కార్యములకు




పెండ్లి దంపతులను మా ఆకర్షణీయమైన నవీనవస్త్రములతో అలంకరించిన నూతన శోభాయమానులగుదురు.

★ ☆ ★

మీ శుభ కార్యములకు అన్ని రకముల బట్టలు అందుబాటులోయున్నవి.
ఒక్కసారి దయచేయండి

పాత్రుడుగారి బాలసంజీవిని (Regd.)

పిల్లల లివర్ & స్ప్లీన్ వ్యాధులను నివారించును.

డాక్టర్ పిల్లా పాపయ్యపాత్రుడు అండ్ బ్రదర్సు.

11, దక్షిణమాడవీధి - మైలాపూరు - మదరాసు.

గుంటూరు బ్రాంచి: 1, పాతంగడిపోలీసు - గుంటూరు.

తిరుచునాపల్లి బ్రాంచి: 16, బుగ్గలీరాని బ్రిజ్‌వీధి - తెప్పకుళం. F.C

— అన్ని మందులషాపులలోను దొరుకును —

## పగడాలపల్లెలో కలరా

శవ సంస్కారణ జరిపే దిక్కుగూడాలేదా?

కందుకూరు తాలూకా పగడాలపల్లెలో కలరా తీవ్రంగా వ్యాపించివుందని, 9 మంది మరణించారని, పలువురకు తగిలివుందని, శవసంస్కారణ జరిపిన దిక్కుగూడాలేదని, గ్రామస్థులు చాలమంది భయపడి వెళ్లారని, శవాలు యిండ్లలో నేవున్నవని తెలుస్తున్నది. ఇది పీరంగ్రీహ్యాండ్రిమరం వర్కేరద్వారా వ్యాపించింది. ఆ మశానికిపోయిన గ్రిద్దలూరివారిలో ఒకరుమరణించారు. ఓరిరు కేసులైన యిల్లుచేరారు.

గిద్దలూరు. —పి. వి.

## ఇదేనా సహాయం!


—(0)—

ఆత్మకూరు తాలూకా వెంగంపల్లె అగ్ని ప్రమాదం సందర్భంలో బాధితుల నిమిత్తం ఒక వేలు కోరా కలెక్టరుగారివ్వడం సంతోషించదగినవిషయం. కాని వెంగంపల్లె, శింకెల్ల, దేవరాయపల్లె, అనంతసాగరం గ్రామాలలో ఎన్నో రీలైల్ అంగళ్లుండే వాటికివ్వకుండా, పదిమైళ్లదూరంలో ఏటికావలవున్న కలువాయి డీలరుకివ్వడం అన్యాయంగావుంది. కలువాయికి పోయి గుడ్డతెచ్చుకోదమంటే బండి ఖర్చు, భోజనం ఖర్చు, కూలీనష్టం యిన్ని యిబ్బందులతో కూడివుంటుంది. ఇదేనా బాధితులైన పేదలకు చేసినసహాయం! దీనివల్ల చేసిన సహాయం వృథా కాగలదు. ఈ గుంభకోణం ఎందువల్ల జరుగవలసివచ్చిందో, ఎవరివల్ల జరిగిందో విచారించి తగిన చర్యగైకొందురుగాక!

దేవరాయపల్లె —గ్రంధి ఆదినారాయణయ్య

## వాకాడు హరిజన హాస్టల్

పై హాస్టలు జూన్ 25 తేది తెరువబడునని, చేరదలచిన హరిజనవిద్యార్థులు 24 తేది సాయంకాలానికి చేరవలెనని, 25 తేద జరుగు పరీక్షలలో వుత్తీర్ణులైనవారుమాత్రం హాస్టలులో చేరుటకు అర్హులని తెలియజేస్తున్నారు.




## పండినప్పుడు గుంజి, ఎండినప్పుడు మోహం చూపితే ఎట్లా?

సూళ్లూరుపేట తాలూకాలోచేరిన దామా నెల్లూరు దేగావారి ఖండ్రిగ, ఉగ్గుమూడి, పంగిపల్లె గ్రామాలలో వర్షంలేక యీ పంట తృణమూ పైరు పూర్తిగా ఎండిపోయినవి. నాల్గవవంతు పంటగూడారాలేదు. ఈ విషయం మా తాలూకా అధికార్లకందరకు తెలుసు. సబ్ కలెక్టరుగారుగూడా మా గ్రామాలన్నీ మాచి పూర్తిగా శిస్తు రెమిషన్ యిప్పిస్తామన్నారు. కాని ఏకొద్దిభాగానికోతప్ప కొరతకంతా పూర్తి శిస్తే గుంజుకొన్నారు. ప్రస్తుతం మా గ్రామాలలో ఎంతిధరపెట్టినా గింజకూడా దొరకడంలేదు. పెద్ద రైతులవద్దగాని, చిన్న రైతులవద్దగాని వారి అవసరాలకుగూడాలేవు. పండిన గ్రామాలలో పుట్టి రూ 500లు అమ్ముతున్నది. అధరకైనా లభించేట్టులేదు.

ఈప్రాంతంలో మైనర్ యిర్రిగేషన్ పనులు జరుగుచున్నవి. కూలీలు గింజలుదొరకక కష్టపడిపోతున్నారు. ఇదివరకు దామా నెల్లూరులో రేషన్ షాపువుంటూవచ్చేది. ఈ సంవత్సరం అదిగూడాలేదు. 23-4-51 తేది సూళ్లూరుపేట మకాంలో కలెక్టరుగారితో వెంటనే రిలీఫ్‌షాపులు పెట్టించి ధాన్యం సరఫరా చేయించమని, విత్తనాలకు, వ్యవసాయ ఖర్చులకు రైతులు డెల్టా ప్రాంతాలనుండి ధాన్యం తెచ్చుకొనుటకు పర్మిట్లు యిప్పించవలసిందని చెప్పుకొన్నాము. రేషనింగ్ లేని ప్రాంతాల్లో రిలీఫ్‌షాపులు పెట్టుటకు వీలులేదని, డెల్టా ప్రాంతములో భూములులేని రైతులకు ధాన్యం తెచ్చుకొనుటకు పర్మిటిచ్చే అధికారం తమకు లేదని, విత్తనాల విషయం ఆలోచిస్తామని కలెక్టరుగారు సెలవిచ్చారు.

పండిన కాలంలో మావద్దధాన్యం నిర్బంధంగాగుంజుకొని, ఆపదసమయంలో మీరేమీసహాయంచేయలేము చేతులువెల్లకిలవేస్తే మాగతి ఏంకావాలో అర్థంగావడంలేదు. ఇప్పటికే ధాన్యం చిక్కకమూన్గంలే కొన్ని సంసారాలు లేచిపోయాయి.

ఇతర తాలూకాలలో రిలీఫ్‌షాపులు పెడుతున్నట్లు పత్రికలలో చూస్తున్నాము. మాకూ ఒక రిలీఫ్‌షాపుపెట్టి సహాయపడగోరుచున్నాము లేకున్న పరిస్థితులుమరింత విషమించగలవు.

దేగావారిఖండ్రిగ —తిరువెర్ల బలరామిరెడ్డి


## ఉదయగిరిలో వయోజనవిద్యా ★ శిక్షణ కేంద్రము ★

ఉదయగిరిలో జరుగుచున్న వయోజనవిద్యా కేంద్రంలో గత 23 తేది పతాకప్రతిష్ఠ, సభ జరిగింది. వి. వెంకటకృష్ణయ్యగారు కేంద్ర కార్యక్రమ నివేదికను చదివిరి. ధూళిపాళ్ల కృష్ణమూర్తిగారు యీకేంద్రము విద్యాబోధనకేగాక, వినోద వికాసములకు, విద్యావిషయిక పరిశోధనలకు నిలయంగావాలని చెప్పిరి.

తదనంతరం నెల్లూరుజిల్లా విద్యాశాఖాధికారి శ్రీ పి. సుందరరాజన్ బి. ఏ. ఎల్. టి. గారు వుపన్యసిస్తూ యీ కేంద్రాలవల్ల క్రియలబ్ధమైన కార్యక్రమ నిర్వహణకు సంఘజీవనానికి అలవాటుపడే అవకాశం కలుగుచుందని నుడివిరి. అధికవ్యయంతోగూడిన పట్టణాలకంటే, పల్లెలలో యిలాటి శిక్షణకేంద్రాలు జరిపినట్టయిన అందరూ పాల్గొనుటకు వీలుంటుందనిచెప్తూ ఉదయగిరిలో శాశ్వతంగా ఒక శిక్షణకేంద్రం నడపవలసివుంటుందనిరి. వయోజన విద్యకు కలసిన అధ్యాపకులవిషయం ప్రసక్తికివచ్చి సుందరరాజన్ గారు "అసలు వయోజన విద్యకు ప్రత్యేకమైన వుపాధ్యాయులుండాలనేవాదన బయలుదేరినది. కాని తర్ఫీదుపొందిన వుపాధ్యాయులు లభ్యంకాలేదు. అందువల్ల ప్రాథమికోపాధ్యాయులే వయోజన విద్యా ప్రబోధకులుగా నియమించబడిరి. ప్రాథమికోపాధ్యాయులకు పల్లెలలో తగిన విరామముంటుంది. అట్టి విరామ కాలమును సద్వినియోగపరచి, దేశసేవాపరాయణులు కావడానికి యీ వయోజన విద్యాబోధనకు భూనుకోదం వుచితంగా కనుపిస్తుంది" అనిరి.

ఉపాధ్యాయుల జీతాలనుగూర్చి మచ్చటిస్తూ "మాకిచ్చు జీతనములు చాలతక్కువని నాకు తెలుసు. కాని మీరు నిర్వహిస్తున్న గురుతర బాధ్యతలో వచ్చుకంటె గౌరవానికి ఎక్కువ్వౌరవమున్నదని గ్రహించండి" అంటూ, "అంధకారంలోవున్న గ్రామసీమలకు మీరు వెలుగు దివ్వెలు" అంటూ పొగడించిరి.

కనీసం లాలుయక్కు వదలడానికి, పత్రిక మూడడానికి, ఉత్తరీకరణం చేయడానికి వయోజనులు విద్యాకంతులైనచో తప్ప ప్రాథమిక పాఠశాలలు సక్రమంగా జరుగవని అభిప్రాయం వెలిబుచ్చిరి. —పి. వి.




జులై 1 తేదీనాటికి విడుదల

'దండోరా'

[కళాశంతుల అభిమాన పత్రిక]

సం॥ చందా రు 6/- లు • విడిప్రతి 0-8-0

మంచి మంచి కథలు - ఎన్నెన్నో వింతలు విశేషాలు, గరమ్-గరమ్ చా - ప్రశ్నలు - జవాబులు, ఇంకా......ఇంకా......

(రచయితలు తమరచనలు జూన్ 20 తేది లోగా ఈ క్రింది అడ్రసుకు పంపగోరడము.)

మే నేజరు: "దండోరా" ఆఫీసు — నెల్లూరు.

వి. నాగయ్య — ఎడిటర్ & పబ్లిషర్.



విటా ✻ అశోక

స్త్రీ లపాలిటి వరప్రసాదిని

శ్వేతర క్తప్రదరము—బహిష్టు—బహిష్టుబద్ధము—నడుమునొప్పి—నిద్రలేకుంటుట

బలహీనము మొదలగు గర్భకోశ వ్యాధుల పోగొట్టి టానిక్కుగా పనిచేయును—

రు 2-8-0 లు

కే. ఆర్. గోపాలబ్రదర్సు—ట్రంకురోడ్డు — నెల్లూరు.


## శిస్తు రెమిషన్

రూ 4,50,000 లు

నెల్లూరుజిల్లాలో వాతావరణాలు పంటగూడా పండని ప్రదేశాలకు యీ సంవత్సరము మొత్తం రూ 4,50,000 లు శిస్తు రెమిషన్ యిస్తున్నది ప్రభుత్వం. ఈ మొత్తము ముఖ్యంగా మెట్ట తాలూకాలలో యివ్వబడుతుంది. మెట్ట తాలూకాలలోని మాగాణిభూములకు 2,00,000; మెట్టభూములకు రూ 2,50,000 లు రెమిషన్ యివ్వబడుతుంది.

## చాకలకొండ నాటకం

ఉదయగిరి తాలూకా చాకలకొండలో, వయోజన విద్యాకేంద్రంవారు గత 22 తేది 'హరిశ్చంద్ర' నాటకం ప్రదర్శించిరి. పటునాటాచార్యానికి చంద్రమతి, విశ్వామిత్రుడు, నక్షత్రకుడు పాత్రధారులకు డాక్టరుగారిచే బహుమతులివ్వబడినవి. యోగ్యులు హెడ్మాస్టరు, అసిస్టెంట్ల కృషి శ్లాఘనీయం.

—వై. మాలకొండయ్య

## వేదాయపాళెం నాటకం

ఆచార్యరంగా పరిచయు వాక్యాలతో పొనకా లాబురెడ్డిగారిచే రచింపబడ్డ 'విజయ వివాహం'ను గత 27 దిర్రాత్రి వీ. రాజగోపాల్ పర్యవేక్షణక్రింద చక్కగా ప్రదర్శించబడినది. ప్రతిభావంతంగా నిర్వహించిన కృష్ణపాత్రధారి మస్తానయ్య అనే బాలుని పువ్వుమాలతో సత్కరించారు. —సంజీవరావు

## మైకాలేబర్ వెల్ఫేర్

మైకా లేబర్ వెల్ఫేర్ కమిటీ ఏర్పడింది. జిల్లాకలెక్టరు అధ్యక్షుడు, వెల్ఫేర్ ఆఫీసరు కార్యదర్శి. మైకావ్యాపారస్తుల తరఫున రెండు అసోసియేషన్ల అధ్యక్షులు శ్రీ తిక్కవరపు రామిరెడ్డి, బెజవాడ రామచంద్రారెడ్డిగార్లను తీసుకున్నారు. కార్మిక ప్రతినిధులుగా కార్మికులనే తీసుకోవడం యీదఫా ప్రత్యేకత. ఒక మహిళా కార్మికనుగూడా సభ్యురాలుగా ఎన్నుకున్నారు. లేబర్ కమీషనర్ ఆఫీసరు శ్రీ వెంకటాచలం, జిల్లాబోర్డు ప్రెసిడెంటుగారలుగూడా యీ కమిటీలో సభ్యులుగా వుందురు. —పి. వి.

## బిట్రగుంట కొట్లాట

గత 26 తేది బాదకాపేటలో ఎరుకల, కత్తెరవాళ్లమధ్య వివాదం పెరిగి, ఈటెలు, చిన్నబుడ్డీలు పార్టీలు, పట్టపగలు, కర్రలు రాళ్లతో కలబడగా బిట్రగుంటపోలీస్ ఉభయపార్టీలకు చెందిన 40 మందిని అరెష్టుచేసింది. కొట్లాటలో 10 మందికి దెబ్బలుతగిలినవి. గాయపడ్డవారిని హాస్పిటల్‌లో చేర్చిరి. పోలీస్ కేసు నడుస్తున్నది. —పి. వి.

—కొరవ 9 వ పేజీలో

## రచయితలకు ముఖ్యసూచన

వార్తలు బుక్‌పోస్టులో పంపేటప్పుడు, ఆ విలేకరులు పేరు అడ్రసు మాత్రం వ్రాసిపంపకరేను. "ఈ విషయం మీ పత్రికలో ప్రకటించవలెను..." అంటూ విషయాల్ని వ్రాయరాదను. అవిధంగా వ్రాస్తే పోస్టల్ శాఖ అధికారులు జరిమానా వేస్తున్నారు గాబట్టి అలాటివి స్వీకరించసాధ్యపడదు. కవర్లో వ్రాసి పంపితే మరీమంచిది. —సంపాదకుడు.

జమీన్‌రైతు

8—6—1951 :: శుక్రవారం
శ్రీ ఖర. జ్యేష్ఠ శుద్ధ చవితి

## చేనేత సత్యాగ్రహం

చేనేత కార్మికుల కోర్కెల సాధనకై చేనేత కాంగ్రెస్ చెన్నపట్నంలో ప్రభుత్వ కార్యాలయం ముందు సత్యాగ్రహం ప్రారంభించి 54 రోజులయింది.

చేనేతవారు ఏడు కోర్కెలు కోరారు. సహకార సంఘంలో చేరడానికి ఒక్కొక్క కార్మికునికి 50 రూ. అప్పు యివ్వాలని, చేనేత వస్త్రాలపై అమ్మకంపన్ను పూర్తిగా రద్దుచేయాలని, ఖాదీ కంట్రోల్ ఉత్తర్వును రద్దుపరచాలని, చేనేతవారికి నెలకు 29,780 బేళ్లనూలు కేటాయించాలని, కొన్ని రకాల గుడ్డను చేనేత పరిశ్రమకు ప్రత్యేకించాలనేవి అందులో ముఖ్యమైన కోర్కెలు.

ఇందులో నూలుకోటా పెంపకం, గుడ్డరకాలు ప్రత్యేకించడం కేంద్రప్రభుత్వానికి సంబంధించిన సమస్యలు. మిగతవి రాష్ట్రప్రభుత్వానికి సంబంధించినవి.

కుటీర పరిశ్రమల ప్రాధాన్యాన్ని గుర్తించి, ప్రాబల్యానికి తీసుకవచ్చింది కాంగ్రెసు. ఆ మహాదాశయ సత్ఫలితమే నేడు క్రమబద్ధముగా, నిర్మాణాత్మకంగా జరుగుతున్న ఏకైక సంస్థ అఖిలభారత చరఖా సంఘం. కుటీర పరిశ్రమలను ప్రోత్సహించడంలో మహాత్ముడు చూపిన ఆసక్తికి కారణం, అది కేవలం పెక్కుమంది ప్రజలకు జీవనసౌకర్యం కలుగజేస్తుందని మాత్రమే. మిల్లులను ప్రోత్సహిస్తే వాటి లాభాలంతా ఏ ఒకరిద్దరు కోటీశ్వరులకో చెందుతాయని, అందువల్ల ఎక్కువమందికి పని కల్పించి, అందరూ సమానంగా ఫలితాలు అనుభవించ అవకాశముంటుందనే ఉద్దేశ్యంతోనే యీనాడు పెక్కుమంది ఖద్దరు ధరిస్తున్నారు. ఈ ఉద్దేశ్యంతో కాకపోతే, స్వాతంత్ర్యం వచ్చినతర్వాత ఖద్దరు ధరించాలనేదానికి అర్థమేవుండదు. పరిశ్రమలన్నీ జాతీయములైన ప్రుడు అది వేరే విషయం.

ఈ దృష్టితో చూస్తే మనదేశంలో భారీఎత్తున సాగుతున్న ఏకైక కుటీర పరిశ్రమ చేనేత. దాదాపు కోటిమంది ప్రజలు కేవలం యీ వృత్తిపైనే ఆధారపడివున్నారు. అలాంటప్పుడు ఆ వృత్తిని మన కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎంతో సహాయంచేసి ప్రోత్సహించడం బాగ చలనిస్తుందను. కాని ఆశించినంత సహాయం ప్రభుత్వాలనుండి చేనేత కార్మికులు పొందలేకపోవడం విచారణీయం.

దేశంలోని చేనేత కార్మికులకు కావలసిన ప్రాప్తి ... కార్మికుల నిరుద్యోగ సమస్య ఏర్పడేదు. అందువల్ల ప్రభుత్వం ... కేటాయించాలి

# ఎలెక్షన్ సన్నాహాలు

—పరిశీలకుడు

### కందుకూరు హరిజన సీటు తిరుగా కందుకూరికే చేరింది!

కందుకూరు హరిజనస్థానం తిరుగా కందుకూరుకే చేరింది. మద్రాసు ప్రభుత్వం పంపిన మార్పులను 6 తేది కేంద్రపార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఆమోదించింది. ఈ హరిజనసీటుమార్పు యీ మార్పుల పర్యవసానంగా జరిగిందన్న మాట. ఈ చిన్న విషయంలో రెండుకోణాల కొంతవారి జరుగుతున్న యీ మార్పులు ఇంగ్లీష్ పాలనలో ముఖ్యపట్టణం ఢిల్లీ నుండి జేలగిరి, జేలగిరినుండి మార్పుజరిగినవృత్తాంతం జ్ఞప్తికి తెస్తున్నవి. ఒక ప్రిన్సిపుల్ ప్రకారం జరిగితే, నీటికి మాటికి యీ మార్పుల అవసరం ఏముంటుంది?

○

కొత్తగా వచ్చిన యీ మార్పుతో పాత నియోజకవర్గాలే ఖాయమైనట్లు మనముకో విద్చు. పూర్తి కందుకూరుతాలూకా, కనిగిరి తాలూకా ఫిర్కా మినహాయించి పొదిలితాలూకా కలిపి కందుకూరుకు రెండు స్థానాలు; వెంకటగిరితాలూకా, సూళ్లూరుపేట తా॥ లోని కొంత భాగం కలిపి, 1 స్థానం; గూడూరు, మిగత సూళ్లూరుపేట తాలూకాతో కలిపి 1 స్థానం. యిదీ హరిజన సీటు కందుకూరుకు మార్చిన తర్వాత కలుగనున్న మార్పులు. మిగతా వాటిలో మార్పేమీవుండదు.

○

### కందుకూరు అభ్యర్థి?

ఇక కందుకూరు స్థానానికి అభ్యర్థి ఎవ్వరు అనేది ప్రశ్న. పెనుమల్లి నాయుడుగారు అభ్యర్థిత్వానికి 'భగవంతునిపాద భారం వేసి" యునుంతోగూడా అర్జీ పెట్టుకుంటాడు గాని, ఎప్పుడూ పంతులుతోగూడావుండే యీయన మంత్రివర్గంచేతిలోవుండే రాష్ట్ర కాంగ్రెస్ టిక్కెటిస్తుందా అనేది అనుమానమే. కాని యీ నూర్ని మార్పుదృష్ట్యా ఆ నియోజక వర్గములో బాస్తో కాస్తో తెలిసిన వ్యక్తి యీయన గానే వుంటాడేమో! పోతే కొండయ్య కాంగ్రెస్‌లో కేవున్నాడు. ఇప్పట్లో దానినుండి వీడిపోయే ఆలోచనగూడావున్నట్టు కనబడదు. కాంగ్రెసు టిక్కెట్టుకోసం జిల్లాలోని ఒక నాయకునిద్వారా ప్రయత్నం చేస్తూవుంటే ఆలో చిస్తున్నట్టు వార్త. ఎందుకైనామంచిది. ప్రయత్నం తల్లకిందులైనా తిరుగుబాటుచేయకుండా ఉండటానికి సాయం. అదే నాయకుడు గారినుండి దుంటే. సాధ్యంగా దంటున్నాడట. అలాంటప్పుడు ఎక్కడైతే, నాయకుడు గారుమాత్రం చేయవలసిన అవకాశాన్ని కాలదన్నుతారా?

మిట్టపల్లి నాయుడూ కూడా తానింకా పులగాట పడుతున్నాడట గాని, సామర్థ్యాలు, సలహా, సహకారాలు దొరకకుంటే ఏమి చేస్తాడుపాపం!

ఏమంటే, నెల్లూరుజిల్లాలో ప్రథమంగా ప్రజాపార్టీలో చేరి, ప్రముఖ సభ్యుడుగావున్న చెంచయ్య. యీ ఎన్నికలలో తనకురాని వ్నా గాలదలకుండావుంటాడా? తా॥ కాంగ్రెసు అభ్యర్థుడు, రాజీనామాయిచ్చి ప్రజాపార్టీలో చేరబోతున్న పట్టాభిని నిలుపాలనే ఆలోచనుండినా, హరిజనస్థానం కలిసిన తర్వాత, ఆ ఆలోచనలో మార్పేమైనా వుంటుందేమో? పట్టాభి గాకపోయినా, గుంటూరుజిల్లావాసి. కందుకూరు ఇల్లరికం వచ్చినఅల్లుడు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, సీతారామయ్యను పోటీపెట్టాలనే ఆలోచనగూడా చెంచయ్యకులేకపోలేదంటారు. ఎంతవరకు యదార్థమో మరి!

హరిజనులకు ప్రత్యేకస్థానం లేదుగాబట్టి ఆలోచనలోవుండిన మన జేవులపల్లి వెంకటకృష్ణారెడ్డి, మ్యాక్సనేటర్ ప్రగడ గార్ల అభ్యర్థిత్వాలు బయటపడే అవసరంగూడా లేదనుకుంటా!

○

### కనిగిరి స్థానం

లాయరు లక్ష్మిరెడ్డిగారికి కాంగ్రెసు టిక్కెట్టు ఖాయమనివినబడుతున్నది. మొయిజు తూమాటి వెంకటప్పనాయుడు వరకూ పుయిజాపె ట్టకుండా వుంటాడా? ప్రజాపార్టీ తరఫున ఆ రెడ్డి లేదుగాని విద్యార్థుడైన గాంధీవాదిగారి పోటీ మాత్రం తప్పక వుంటుందట.

○

### దర్శి సీటు

మేము యిదివరకు చెప్పినట్లు సీనియర్ కాంగ్రెసువాది మహానందవున్నాడు. కాని ఎందువల్లనో సానికొమ్ము పేరు యీనియోజకవర్గంలో కూడా వినబడుచున్నది. ప్రజా పార్టీ అభ్యర్థిగా గురప్పనాయుడు పోటీ వుండ నిచ్చింది.

ఈ నియోజక వర్గంలో క్రొత్తవిశేషం ఒకటి వినబడింది. నెల్లూరు వైశ్యాభ్యుదయసంఘం, తమకున్న సర్వశక్తులు వినియోగించి ఒకవైశ్యుని గెలిపించడానికి సన్నాహపడుతున్నదట. ఈ అభ్యర్థి 'గీటురాయి' సంపాదకుడు కోట వెంకటరంగం బి. ఏ. గా వుంటాడా?

వెంకటరంగం పార్లమెంటు దక్షిణ నియోజక వర్గంలో నిలుస్తాడనే వదంతి వున్నప్పుడు ఆ విషయమై ఆయనను అడుగగా, తనకా ఉద్దేశ్యమున్నదిగాని, ఏ బలపడుతుందో అంటాడు. దీన్నిబట్టి పెద్దదానికి గాకపోయినా, చిన్నదానికైనా వెంకటరంగంగారు పుంటేం దుకు ప్రయత్నిస్తారేమో ననిపిస్తుంది. అలాంటప్పుడు వైశ్యాభ్యుదయ సంఘం కలిగించే ఈ అవకాశాన్ని ఆయన జారవిడుస్తాడా?

ఎందువల్ల వెన కాడుతున్నదో మాకర్థంగావడంలేదు.

మిల్లుబట్టకన్నా, చేనేతబట్ట ధర ఎక్కువగా వుంటున్నది. దీనికి అనేక కారణాలుంటాయి. కూలి రేటు, నూలు అధికధర మొదలగునవెన్నో దీనికి దోహదకూరవి. అందువల్ల చేనేత గుడ్డ మిల్లుల పోటీకి నిలవలేదు. కావున నే మద్రాసు ప్రభుత్వం చేనేతబట్టపై అమ్మకం పన్ను పరంతగ్గించింది. ఆ కొరకుగూడా తగ్గించి ఆపరిశ్రమకు తగిన ప్రోత్సాహమివ్వవలసిందిగా కోరుతున్నాము. మిల్లుల పోటీనుండి చేనేత పరిశ్రమ కట్టుకోవాలంటే కొన్ని రకాల గుడ్డలను ప్రత్యేకింపగూడా అవసరమని కేంద్రప్రభుత్వం గుర్తించవలెను.

మద్రాసు ప్రభుత్వం చేనేతవారి కోర్కెలను సానుభూతితో ఆలోచించి, యిదివరకు అంగీకారరహిత్యమైన నిర్ణయాలనికి, రాష్ట్రమంతటా పాకిపోయిన సమ్మె సత్యాగ్రహానికి అవకాశంలేకుండా తగుయత్నాలు చేయాలని కోరుతున్నాము.

### నవ్వితే నవరత్నాలు

పేరు రాజా, అక్కినేని నాగేశ్వరరావు, వాణిశ్రీ వుంది.

చిత్రం చూస్తే 1951 సంవత్సరంలో యింతకంటే పనికిరాని చిత్రం రాలేదనిపిస్తుంది.

ఆశయమూ, అర్థమూ లేని అస్తవ్యస్త కథ ఉత్సాహంగా పాడిన ఆరుపాటలతో యీ నవరత్నాల ఇతివృత్తం.

ఒక సామాన్య కుటుంబీకుడు; రెండవ భార్య వచ్చింది, ఆ రెండోభార్య కూతుళ్లు. రెండవ భార్యగయ్యాళి. సవతి కూతుర్ని హింసిస్తుంది. స్వర్గంలోవున్న ఆ బిడ్డ తల్లి కూతురు కష్టాలన్నిటినీ మానవరూపంలో కనిపించి ఆదుకొని, ఒక వరం ప్రసాదిస్తుంది. నవ్వితే నవరత్నాలు రాలాలని. కూతురు నవ్వడం, రత్నాలు రాలడం, తండ్రి అవి రాజుగారికి అమ్మడం, రాజా గారి ప్రేమించి, పెళ్ళికొడుకుగా నిర్ణయించడం, మోసపోవడం, గౌరి ఒక రాక్షసుని చేతిలో చిక్కడం, నానా కష్టాలుపడి గౌరి రాజుగారిని పెళ్ళిచేసుకోవడం. ఇదీ కథ.

ఇందులో ఒక పాత్రకీ మరొక పాత్రకి ఏమాత్రం సంబంధం కనుపించదు. ఎక్కడ ... ఒక్క సంఘటన మాత్రమే ...

—కొరతకి ... పరిశీలకుడు

విరి అలంకారాభిలాషులు

## వెంకటగిరిహాల్

ట్రంకురోడ్డు — నెల్లూరు.

మిమ్ములను శోభాయమానముగా అలంకరించు — మీ అభిరుచులకు సరిపోయే అమూల్యమైన నవనాగరిక రక రకాల గుడ్డలు

వెంకటగిరి సరిగె చీరెలు - సాదా చీరెలు - బెంగుళూరు,
బెంగాల్ - కొల్లెయిగాల్ - కాంచీపురం పట్టు రకాలు,
బొంబే ప్రింటెడ్ చీరలు — ఇంకా ఎన్నో
లినన్ - జార్జిట్ సిల్కులు - ప్రింటెడ్ ఆర్గండీ - లాంగ్
క్లాత్ బ్రిన్స్ - అనేక రకములు - ఇంకా ఇంకా ఎన్నో
చెప్పలేనన్ని రకాలు - చూస్తే కండ్లు భ్రమిస్తవి.
. . . . అందరికి అందుబాటులో యున్నవి . . . .

ప్రొప్రయిటరు : సనదు వెంకటసుబ్బయ్య.

# రష్యాలో విదేశాంగనీతిని నడిపించేవారికి చాలభాగం మెకార్థనీయం అలవడిపోయినట్లున్నది!

## లోకాభిరామాయణం

చుండి జగన్నాథం

శ్రీనగర్‌లో కాశ్మీర్ జాతీయమహాసభ సమావేశమైంది. ఇది ఆ స్టేట్ చరిత్రలో అమిత ముఖ్యమైనదట్టు. ప్రపంచసమితి న్యాయాంచే స్తుందనుకొన్నార్లు, అది జరిగించిన అన్యాయాన్ని తొలగించుకోవడానికి కొన్నార్లు రంటాయపడి, పిమ్మట సమితికి ఒక సలాము చేసి 'మా భవిష్యత్తును మేమే నిర్ణయించుకుంటాం. మాకు మీరు అడ్డంరాకుంటే, సహాయపడినంత మేలు' అని కాశ్మీర్ ప్రజ తమ ప్రభుత్వం ద్వారా ప్రకటించారు.

అతే, అద్దకే పనికిరాదని మేము మొత్తుకు టేను; కాశ్మీర్ భవిష్యత్తును నిర్ణయించే పరిషత్తు సమావేశం కారాదదు - అని పాకిస్తాన్ గగ్గోలు చేసింది. ఆపన్నప్రసన్నులైన బ్రిటన్-అమెరికాలు వెంటనే సమితిలో పాక్ పక్షంగా ఒత్తిడి తెచ్చాయి. సమితిసంరక్షణసంఘం (భద్రతామండలి) అంతట ఇండియాను పిలిపించి 'ఇందుకు నీ జవాబు?' అని అడిగింది. సమితి నిర్ణయాలకు విరోధంకాని పద్ధతిగానే, కాశ్మీర్ పరిషత్తు ప్రవర్తిస్తుంది అని ఇండియా సమాధానమిచ్చింది. 'జనవాక్యనిర్ణయం సమితి అధ్వర్యాన జరగవలెనని లోగడ సమితియే నిర్ణయించింది గనక ఈ కాశ్మీర్ పరిషత్తు జరగనీయరాదు' అని పాకిస్తాన్ పట్టుబట్టింది.

పర్యవసానంగా, ఒక కెనిల్ పాక్-ఇండియా ప్రభుత్వాలకు సమితి సంరక్షణ సంఘపు అధ్యక్షుని వద్దనుంచి అందినది. కాశ్మీరంలో నిష్పక్షంగా జనవాక్య నిర్ణయించే విధానానికి భిన్నంగానుండా వర్తించవలసిందని ఇండియాను సమితి ఆదేశించింది. నీళ్లూ కాస్త తెలివిగా మసలుకో అని పాకిస్తాన్‌కూ హెచ్చరిక చేయడమైనది.

సమితి ఆజ్ఞలను శిరసావహించుటకు తా మెల్లప్పుడూ సిద్ధమేనని పాకిస్థాన్ పునఃప్రకటించింది.

పరిషత్తే కాశ్మీర్ భవితవ్యాన్ని నిర్ణయిస్తుంది. అందువల్ల పరిషత్తును ఏర్పాటుచేసుకోవడం జాతీయ మహాసభలో తీర్మానించు కుందామని కాశ్మీర్‌వాసులు భావించారు. ఆ సమావేశమే ఈ వారంలో జరిగింది.

బ్రహ్మదేవుడొచ్చినా తమ పట్టుదలను సడలింపజాలరని షేక్ అబ్దుల్లా ప్రకటించాడు.

★

బ్రిటిష్ ప్రభుత్వపు ప్రతినిధులు ఈ గడ్డ మీద కాలుపెడితే ఖబడ్దార్! అని పర్షియా ప్రధానమంత్రి అన్నట్టు వృత్తాంతం అందినది.

ఎట్లాయినాసరే, పర్షియా, బ్రిటన్ ప్రభుత్వాలు పరస్పరం సంప్రతించుకొని, ఆయిల్ (నూనె) సమస్యను పరిష్కరించుకో వలసిందని అమెరికా ఒత్తిడి నిత్యం అధికమవు తున్నది.



కాశ్మీర్ జాతీయ మహాసభ నాయకుడు 'కాశ్మీర్ కేసరి' అబ్దుల్లా

మీర ఈరాన్ (పర్షియా) దళి నాయకు డైన ఇప్పటి ప్రధానమంత్రికి కాళ్లు, చేతులు చల్లబడినవి. తనే గనక ప్రధాని అయితే, సూర్యచంద్రాదులు దిక్కులు తప్పినా, 'ఆయిల్ గనులను పర్షియా ప్రభుత్వం తీసికొనుకుంటుంది' అని ఆయన అధికారపూర్వం డింకాలు పలికినాడు. ఇక ఈయన హయాంలో ఆ ఆశయసిద్ధి కాలేక్క అని అభిప్రాయపడితే, ఛూర్తాగ్రేసరులైన మీర ఈరానీయులు వీనికి చేటుచూడుస్తారు. అందుకనే, పార్లమెంటులో శాశ్వతంజరి సమర్పించి ప్రధాని ఇట్లని విన్నవించుకున్నాడు. 'నాకీ పదవిమీద మోహం లేదు. ఈపని కాగానే, దీనిని ఎవరికైనా ఇవ్వండి.'

ఐతే 'ఈపని' అయ్యేట్టులేదు. అందువల్ల ఆతడిపనే అవుతుంది. పదవీ, ప్రాణం రెండూ ఒకేసారి అదృశ్యం కాగలవు.

ఇంతలో ఈసమస్య హేగు కోర్టుకెక్కిన దరుపరి, అన్ని పార్టీలకు నోటీసులు, సమన్లు అందినవి. (అంతర్జాతీయ న్యాయస్థానం హేగులో వున్నదిగనుక, దానిని హేగు కోర్టు అంటారు) ఈకోర్టు ఎదుటకు రావలసినదేను ఇటువంటిది కాదు—ఇది ఈరాన్ స్వకార్యం. ఇందులో పరులకు జోక్యంతావడనం — అని ఈరాన్ ప్రభుత్వం వెల్లడించింది.

తగాదాను పరిష్కరించడానికి ఒక తీర్పరిని ఏర్పాటు చేయవలసిందని బ్రిటిష్‌పక్షం కోరింది. ఇప్పుడిప్పుడే అది సాధ్యంకాదని కోర్టువారన్నారు.

అవతలిపక్షం కోర్టువారి విచారణకు హాజరు కానప్పుడు, బ్రిటిష్‌వారు తగాదాదకంతా సాగించడం ఎందుకంటారా? 'మాదారా, ప్రజలారా, న్యాయస్థానాన్ని ధిక్కరించిన పర్షియనుల పైకాని' అని ప్రకటించి, చర్య గావపరమైనపుడైతే. దానికి నాందిగా ఈ ప్రకటనను చూపవచ్చు.

ఆయిలు గనాపళ్యం ఏమనగా:-రష్యా హాయం లేనిది, ఈవిధంగా బ్రిటిష్ కంపెనీని స్వాధీనం చేసుకోవడం పర్షియాకు తరంగాదు. రష్యా జోక్యపడితే, పర్షియా కొలకర్తలకు స్వస్తిపాడకం తప్పదు. వెంటనే ఆమెరికా జోగపడుతుంది కాదా. పర్షియా కొరియా కావచ్చును ఈ భయంతో, టూకోదా పర్షియా మంత్రిమండలి బాధపడుతున్నది.

ఇట్లుండగా, కంపెనీవద్ద పర్షియాలో వున్న పెట్రోల నింపే ఓడలను వాపసు తెస్తామని బ్రిటిష్‌వారు బెదిరించారు. జాతీయం వినతర్వాత, ఇందువల్ల పర్షియనులు చాలనష్టం పొందగలరు. పెలపెలికట్టే రాయల్టీసొమ్ము యివ్వడం కంపెనీవారు లోగడనే మానించినారు. పైగా, గడబిడ ఆరంభమైతే యుద్ధనౌకలు రాగలవని బ్రిటిష్‌వారు బెదిరించారు కూడా.

★

కొరియాలో కొరివి చల్లారడానికి ఇదే సమయము రష్యా-చైనాలు ఈ తరుణమును జార విడువరాదు ప్రపంచసమితి రాయబారిలు ఇండియాద్వారా శాంతి సంప్రదింపులు సాగిస్తారని తెలిసింది.

రష్యాగా విదేశాంగనీతిని నడిపించేవారికి చాలాభాగం మెకార్థనీయం అలవడిపోయినట్లున్నది. లేకుంటే, ఈపరికెప్పుడో కొరియాలో రాజీదొస్కు వలసింది.

తూర్పు యూరప్‌లోవలె, అంతటా నల్లేను మీద బండిలాగా తమ రథం సాగుతుందని రష్యనులు భావించి, కొరియాలో తమ ఉత్తరాది అంజ నీయుల్లకు ప్రోత్సాహం యివ్వడం ప్రథమ తప్పిదం. ఇచ్చాకేహో, 38-వ అక్షాంశరేఖ దాటగానే, సమితి పిలుపునివిని, వెనక్కినడిచి, రాజీచేసుకొనివుంటే, 'శక్తే మనుష్యులను కాము సుమా' అనే భావం చెడగొట్టుకో కుండా వుండేవారు ఉత్తరకొరియనులు—చైనీయులు—రష్యనులు అంతానూ.

ఈ కొరియా గొడవలో చైనా ప్రఖ్యాతి, ప్రతిష్టా మంటగలిసినవి. తన తప్పిదం యేమీ లేకుండానే, లోకులకోసం — ఆత్మసంరక్షణార్థము (రెండూ అలా పెనవేసుకవచ్చినవి) చైనా రణరంగంలో ప్రవేశించవలసివచ్చింది.

★

'ఇక నేను వినను. మీరెంత ప్రాథేయపడినా లాభంలేదు. పాట్నాసభ ఆగదు. కృపలానీ రథం పాటునబడ్డది. దాని నాపడానికి నా సాధ్యమా?' అనే ధోరణిలో ఆచార్య జెబ్రితిమిలారే కాంగ్రెసువారితో అన్నారు.

సమావేశానికి సోషలిస్టుపార్టీ నాయకులనూ కృపలానీకి ఆహ్వానించారు.

పాట్నా తర్వాత సంఘటనల సారాంశము ఛాయా మాత్రంగా, మొన్న పార్లమెంటులో రాజ్యాంగపు సవరణల చర్చలో ఆచార్యులు వెల్లడించిన ధోరణిలో వెల్వడింది.

"ఇదంతా విగ్రహారాధనైంది ఆఖరుకు. రాజాజీ లేక అంబేద్కర్ తేదలసిన బిల్లును నెహ్రూ ముఖతః ప్రవేశపెట్టించి, మా పెత్తన మద్దడమా?" అని ఆచార్యులు ఆగ్రహించారు.

నెహ్రూ గాంధీజీద్వారా కృపలానీ ప్రభృతులు చేవిన్నట్లే, నేడు తదితరులు నెహ్రూ ద్వారా చేస్తున్నారు. ఆ మహాత్ముని ఎన్నింటికీ అడ్డం పెట్టుకోరు?

నవ్వుమంగులే, అదీకాదదు, ఇదీకాదదు.

—తరువాత 7 వ పేజీలో

## ఊసుపోక...

పూజ్య రాజాజీ అన్నాడు "మనకు కావల సినది Least Government కాని, Most Government కాదు" అని—

రాజాజీ ఈమాటలను అన్నప్పుడు చాలా మందికి వాటిలోనిభావం అర్థంకాలేదు. కాని, ఆభావం ఇప్పుడిప్పుడు కొందరికి అర్థంఅవుతూ వున్నట్లు కనపడుతోంది.

భారతదేశానికి, నేటి స్వాతంత్ర్య వాతావరణం ఆవహించిన కీడలన్నింటిలోనూ, మొట్ట మొదటగా కొట్టవచ్చేనది ఈ Most Government ఏమో ననిపిస్తుంది.

ఎందుకంటే, 'పరిపాలన'కంటే, ఈనాడు "పరిపాలకులు" ఎక్కువైపోయారు; ఇంకా ఎక్కువై యున్నారు. కేంద్రంలో మంత్రివర్గం, రాష్ట్రాల్లో మంత్రివర్గాలు, సంస్థానాల్లో మంత్రివర్గాలు—ఆయామంత్రివర్గాల్లో మంత్రులు, ఉపమంత్రులు, పార్లమెంటరీ కార్యదర్శులు—వీరి సంఖ్య దినదినమూ పెరగడమేగాని, తరగడం అంటూ కనపడదు.

పోలా పెరిగి, ఈనాడు భారతదేశంలో 250 కుపైబడి వంతు మంత్రులు తయారైనారు.

వీరి జీతనాతాలక్రింద, సిబ్బందిక్రింద సంచారాలక్రింద ఏటా 2½ కోట్లరూపాయలు వ్యయమైపోతూ వుంది. అంటే, దాదాపు ఒక్కొక్క మంత్రిక్రింద ప్రభుత్వవ్యయం లక్ష రూపాయలు అవుతూవున్నట్లు తేలుతున్నదని పత్రికలు వ్రాసినవి.

బ్రిటిష్‌వారి హయాంలో యావత్తు దేశంలో మంత్రులసంఖ్య 20 మందికి దాటలేదు. ఆ ఇరవైమందే దేశాన్ని ఇంతకంటే సుభిక్షంగాను - భద్రంగాను పరిపాలించగలిగారనేది నిర్వివాదాంశం. ఈ మాటలంటే చాలా మందికి ఆగ్రహం రావడంమాట నిజమే! కాని యిది సత్యం; అది రెప్పుడూ దేదు గానే వుంటుంది......!!

కాని నేడు మన సిద్ధాంతాలు - తరహాలు తలక్రిందైపోయాయి; న్యాయమూ భూరితమయిపోయాయి......!!

ప్రజాపరిపాలన పేరుతో, పాలకులుగా తయారవడం, మంత్రులైపోతూవుండడమూ నేటి నీతి! ఫలితంగా 'పరిపాలన'లో పరిపాలకుల సంఖ్య పెరిగిపోయింది. పర్యవసానం ఏమిటి? ప్రజలబాధ్యతల నన్నిటినీ సంకుచితపరచి, వాటిని ప్రభుత్వం తన భుజస్కంధాలపై వేసుకొని చేసారడం! ఎక్కడికక్కడ సమస్యలను పరిష్కరించుటకై విధానాలనుమాని అన్నిటినీ కేంద్రీకరించడం, తద్వారానే పెరిగిపోతూవున్న పరిపాలకులకు పని ఎక్కువౌతుంటుందీ!

మంది ఎక్కువఅయితే, మజ్జిగ పలుచనఅయినట్లు పాలకులు ఎక్కువకావడంతో 'పాలన' పలుచన అయిపోతూవుంది.

Least Government పోయి, Most Government తయారవుతూవుండటం

—తరువాత 12 వ పేజీలో

# కాశ్మీర్ సమస్య ఆధారంగా పాకిస్థాన్ కోర్కెను చెల్లించుటకు భద్రతాసంఘం ఇండియాపై ఆంక్షలు ప్రయోగిస్తుందా?

కాశ్మీర్ సమస్యను పురస్కరించుకుని, పాకిస్థాన్ చేస్తూవున్న విష ప్రచారం 'గోబెల్స్'ను కూడా మరపుకు తెస్తూవుంది - ముస్లింలీగ్ అధికారవాణి, పాకిస్థాన్ ప్రభుత్వపు అంతరంగ ప్రతినిధి అని చెప్పదగిన "డాన్" పత్రిక ఇటీవల ఒక ప్రధాన సంపాదకీయవ్యాసంలో కాశ్మీర్ సమస్యగూర్చి చేసిన సూచన, ఈ సందర్భంలో గమనీయమైవుంది. "...కాశ్మీర్ సమస్య ఇంతట్లో పరిష్కృతమయ్యే ఆశలు లేవని తేలిపోయింది. ఇక జరుగవలసిన పని ఏమిటనే విషయమైనా ఇక భిన్నాభిప్రాయాలు అవసరంలేదు. కాశ్మీర్ మధ్యవర్తిగా రాబో తున్నా డా" గ్రహామ్, కాశ్మీర్ సమస్యను తిరిగి భద్రతాసంఘానికి నివేదించడమే. భద్రతాసంఘం, అంతట తాను చెప్పదలచుకున్న తీర్పును అంగీకరించమని భారత ప్రభుత్వాన్ని ఆదేశించడమే కాకపోతే, భారత ప్రభుత్వంపై ఆంక్షలు విధించబడగలవని తెలియచేయడమే!! ఇన్నాళ్ళుగా కాశ్మీర్ సమస్య యెడల ఓర్పుతో వేచివున్న పాకిస్థానీయులు మరికొన్నాళ్లపాటు వేచియుండలేకపోరు. భద్రతాసంఘం తన ధర్మాన్ని తాను నెరవేర్చుతుందా? ఆక్షేపణయేవుండదు; లేనిచో పాకిస్థాన్ అట్టి ఆంక్షలను తనకైతానే భారత్ మీద ప్రయోగిస్తుంది. 'కాశ్మీరును రక్షించుకోడానికి' పాకిస్థాన్‌కు ఇంతకంటె మార్గాంతరంలేదు; అనిశ్చితంగా వారు ఎన్నాళ్ళు వేచి వుండగలరు?!!

ఇదీ 'డాన్' పత్రిక వెళ్లగ్రక్కిన ఆక్రోశం!

ఒక్క 'డాన్' పత్రిక మాత్రమే కాదు; పాకిస్థాన్‌లోని దేశభాషా పత్రికలన్నీ ఇంతకంటె విషాన్ని వెళ్లగక్కుతున్నాయి. "ఉభయ దేశాలమధ్య సౌహార్ద్రాన్ని పెంపొందించాలి" అంటూ, భారత్ పాకిస్థాన్ పత్రికాసంపాదకులు నిరుడు కావించుకొన్న ఒప్పందాన్ని పాకిస్థాన్ పత్రికాప్రపంచం ధ్వంసం చేసి [illegible] ఏనాడో జరిగిపోయింది! ఇప్పుడా పత్రికలు 'కాశ్మీరును కాపాడుకోవాలి' అనే నినాదాన్ని ప్రచారం చేయడం ఒక్కటే పనిగా పెట్టుకొన్నాయి.

పత్రికలలో మాత్రమేగాదు; క్లబ్బుల్లోను, మసీదుల్లోను "మత యుద్ధ ప్రస్తావనలు" ఎక్కువైపోయాయి. "జిహాద్" ప్రచారాన్ని ఇతోధికంగా నడపడంకోసం ముస్లింలీగ్ ఈమధ్య చాలా ప్రయాసపడుతూవుంది. అందుకోసం కొత్త కొత్త సంఘాలను స్థాపిస్తూ పాకిస్థాన్‌లోను, కొండజాతుల ప్రదేశాల్లోనూ వారిని సంచారం చేయిస్తూవుంది.

ఈయీ వివిధచర్యలఫలితంగా, కాశ్మీర్ సమస్యయెడల పాకిస్థాన్ వైఖరి ఏమో బాగా ప్రస్ఫుటమవుతున్నది: "కాశ్మీర్ ప్రభుత్వం ఏర్పరుస్తూవున్న రాజ్యాంగనిర్మాణసభ ప్రయత్నాలను నిరోధించాలి. అందుకు భారత ప్రభుత్వంపూనుకోవాలి. లేకపోతే, భారతదేశంపై తీవ్రచర్యలను తీసికోవాలి"-

ఈ అభిప్రాయాన్ని ప్రకటిస్తూ, పాకిస్థాన్ ఐక్యరాజ్యసమితిపై ఒత్తిడి తెచ్చింది. పాకిస్థాన్ పాడినపాటకు తాళం వేయడం ఒక్కటే చేస్తోన్న ఐక్యరాజ్యసమితి అందుకు అంగీకరించి, భారతప్రభుత్వానికి అట్టి సూచన చేసింది. ఆ సూచనను భారతప్రభుత్వం, ఆ [illegible] రాజ్యాంగంలో తీరిక లేదని తెల్లంచేసింది.

1947 లో, కాశ్మీర్‌పై పాకిస్థాన్ దాడి సల్పినసమయంలో, కాశ్మీర్ ప్రభుత్వం మహారాజా భారతసమాఖ్యలో చేరిపోతూ, తన్ను పాకిస్థాన్ దురుద్యోగంనుండి రక్షించమనికోరి నప్పుడు, ఆ కోరికను మన్నిస్తూ, భారత ప్రభుత్వం ఒక షరతుపెట్టింది. కాశ్మీర్‌లో ప్రజా ప్రభుత్వంఏర్పడటము, ఆ వెనుక ప్రజా పరిషత్ ఏర్పడి దీనిని ఆమోదిస్తూ, నూతనరాజ్యాంగాన్ని రక్షించుకోవడము జరుగవలెనని, భారత ప్రభుత్వం ఆనాడిచ్చిన సూచన మేరకు నేడు కాశ్మీర్‌లో ప్రజాపరిషత్తు స్థాపనాయత్నాలు జరుగుతున్నాయి.

రక్షణ, రవాణాలు, విదేశాంగ విధానాలు మొదలైనవిషయాలుతప్ప, కాశ్మీర్ అంతరంగిక వ్యవహారాలలో భారతప్రభుత్వానికి ఏలాటి ప్రమేయమున్నూ లేదు. దీనిని ఐక్యరాజ్యసమితి పంపిన రెండు పర్యవేక్షక సంఘాలు ఆమోదించి గుర్తించాయి. ఐక్యరాజ్యసమితిన్నీ అంగీకరించింది. యదార్థం ఇట్లావున్న ఈసమయంలో "కాశ్మీర్‌లో ప్రజాపరిషత్ స్థాపనాయత్నాలను నిలుపుచేయమని "భారత ప్రభుత్వం కాశ్మీర్ ప్రభుత్వాన్ని ఎలా ఆదేశించగలుగుతుంది? ఆదేశించమని ఒత్తిడిచేయాలంటూ గోల పెడుతున్న పాకిస్థాన్ ప్రభుత్వానికి నీతి జాతి వున్నదా? అట్టి నీతి నియమాలులేని పాకిస్థాన్ వాదాన్ని చేకొని, భారతప్రభుత్వానికి సూచన లీయ సాహసించిన ఐక్యరాజ్యసమితికి, ధర్మకర్తృత్వసంఘానికి న్యాయం, ధర్మంవున్నాయని ఎలా అనగలం?

'శేర్' అని పేటతెలం అయినది గనుకనే కాశ్మీర్‌ప్రధాని షేక్ అబ్దుల్లా ఆ సూచనలను గౌరవించలేదు. పైగా ఈఅధర్మాన్ని ఖండిస్తూ గతవారం సమావేశమైన "కాశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్సు"లో షేక్ అబ్దుల్లా గర్జించాడు. పాకిస్థాన్ పక్షపాతవాదాన్ని సమర్థిస్తూ చీటికీ మాటికీ విపరీత తీర్మానాలను చేస్తూవున్న ఐక్యరాజ్యసమితిలో పాశ్చాత్యరాజ్యాల స్వార్థపర్వతం, ఎట్టి కుమార్గాలను అనుసరిస్తున్నదో షేక్ అబ్దుల్లా స్పష్టంగా బహిర్గతం చేశాడు. "ఈ ప్రజాస్వామ్య యుగంలో, ప్రజాభీష్టాన్ని అనుసరించి స్వతంత్రమైన రాజ్యాంగాన్ని ఏర్పరచుకోవడం ప్రతిదేశానికి ప్రాథమిక హక్కు అయివున్నది. జరగోబోయిన ఓటింగు ఫలితంగా కాశ్మీర్‌లో అట్టి ప్రజాపరిషత్తు ఏర్పడబోతున్నది. కాని, అట్టి ప్రజోద్యమాన్ని వారించమని, 'ప్రజాస్వామ్యధర్మాన్ని కాపాడటంకోసం బద్ధకంకణాన్ని కట్టుకొన్నా'నని చెప్పే ఐక్యరాజ్యసమితి ఆదేశిస్తున్నదంటే అంతకంటే అసంగతము, అన్యాయము, అప్రజాస్వామికము [illegible] ఏమైనా రాజ్యాంగపరిషత్తు స్థాపనలో కాశ్మీర్ ప్రజల సంకల్పం అప్రతిహతం" అంటూ జాతీయమహాసభ తీర్మానించింది. సభకు హాజరైన యాభై వేలమంది ప్రజలు దీన్ని ముక్తకంఠంతో సమర్థించారు.

ఈ ప్రతిధ్వని ఐక్యరాజ్యసమితి సదస్యులలో ఇంగిలీజ్జారాష్ట్ర కలిగిస్తే ఐక్యరాజ్యసమితి మనుగడ సార్థకమవుతుంది. మత యుద్ధాలు, కాశ్మీర్‌ను కాపాడుకోవటం, ప్రాణత్యాగాలు-అనే ఆవేశాల నుండి పాకిస్థాన్‌ను మందలించి సక్రమమైన మార్గానికి దానిని మరల్చడమే ధర్మకర్తృత్వసంఘం ఆచరించవలసిన ధర్మం.

ఈధర్మాన్ని ధర్మకర్తృత్వసంఘం ఆచరించకపోతే, కాశ్మీర్ ప్రభుత్వం, భారతప్రభుత్వం దానిని ఆచరిస్తాయి, ఆచరింపచేస్తాయి-అప్పుడు కాగలపనిని గంధర్వులే తీరుస్తారు.

## లోకాభిరామాయణం

[6 పేజీకొరవ]

చతురుడు, మేధావి, కార్యవాది, పురోగామి అయిన కృపలానీ నిష్క్రమణను అవలంబించిన ధోరణి, నేడాతనికి అసహ్యంగావున్నది. అది సహజమే. గొప్పబుద్ధిగలవారు, 'నిన్న అట్లంటిమే? నేటికి ఇట్లంటే' అని సంకోచించేవారు కారు. అది ప్రాజ్ఞుల లక్షణం.

తప్పును గుర్తించుకున్నతర్వాత, గిరి హిమాలయమైనంతదైనా, దానిని ఒప్పుకోవడమే ఉత్తమం. గాంధీజీ నేర్పిన గుణపాఠమే అది. దాని చెప్పింతకే వేదమని ఏమాత్రం ఆయనకు తెలుసు.

అందువల్ల రాజకీయ విగ్రహారాధనను తోసిపుచ్చి, తప్పొప్పులను గుర్తించమని, ప్రజలకు సులభోధకంగావుండే మార్గాన్ని అనుసరించడం కృపలానీయుల కర్తవ్యం.


‘పెండ్లి పిలుపు’

★

మీ శుభ కార్యముల కొరకు కొరకు అందమైన ఆహ్వాన పత్రికలు వివిధ రకాలలో సేకరించి వున్నాము, మీ అభిరుచికి తగిన రకం చూచి ముద్రణ కిచ్చిపోవుదురు రండి!

వివాహ ఆహ్వానాలేగాదు అందమైన, ఆకర్షణీయమైన అన్ని రకముల అచ్చుపనులకు

జమీన్‌రైతు పవర్‌ప్రెస్

తిప్పరాజువారివీధి—నెల్లూరు


## వినదగిన విషయాలు

ఇటీవల అమెరికా ప్రభుత్వం పసిఫిక్ దీవుల్లో ఒకచోట కొత్తప్రయత్నించిచూచిన హైడ్రోజన్ బాంబు చాలా విజయవంతమైన ఫలితాలనిచ్చింది. నూరుమైళ్లచుట్టూగల ప్రాంతం ధ్వంసమవడమేకాక 16,0,00 మైళ్లవరకు దాని ప్రభావం పోకుండటం!

♦ ♦ ♦

రష్యా, అటమిక్ బాంబులను చేయడంలో పూర్తి [illegible]. ఇక హైడ్రోజన్ బాంబులు తయారుచేయడానికి అది పరిశోధనం సాగిస్తున్నదట. అయితే, దానికి కలసిన ముడిపదార్థాలకోసం రష్యా చాలావెదుకుతున్నదని, అమెరికా ప్రభుత్వరసాయనిక శాఖ పరిశోధకుడు ఇటీవల వెల్లడించాడు.

♦ ♦ ♦

మలయాలో తిరుగుబాటుదార్లనుఅణచివేయగలిగామని చంకలు కొట్టుకుంటున్న బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు ఇటీవలి అంచనాల ప్రకారం ఇంకా 20 వేలమంది గెరిల్లా నాయకులున్నట్లు తెలియరాగానే కాళ్లు చల్లబడినంతపనైంది.

♦ ♦ ♦

భారతపార్లమెంట్ అధ్యక్షునికి సింహాసనక్రింద పదివేల రూపాయలను కేటాయించాలని పార్లమెంటు చేసిన నిర్ణయాన్ని చూచి కొంతమంది నివ్వెరపోయారు. కాని పన్నులన్నీ చెల్లించగా ఆయనకు మిగిలేది రు 500 లు మాత్రమేనట!

♦ ♦ ♦

టిబెట్టుకు తరలివస్తున్న చైనా లామాలతోడుగా కొంత మంది సైనికులు కూడా పంపుతున్నదట. 'అతను స్వీకరించేది టిబెట్టుపై మతాధిపత్యమైతే ఈ సైనికులు ఎందుకు?' అని తలెత్తిన విమర్శకు సమాధానంగా, "గౌరవార్థం" అంటూ చైనా ప్రత్యుత్తరమిచ్చిందట.

♦ ♦ ♦

నేపాల్‌లో రాణాప్రభుత్వం 'వీరవాహిని' అను పేరుతో ఒక దళాన్ని సృష్టించింది. చిత్రమేమంటే ఇది పఖ్తూన్ మూఢభక్తి అనుబంధసంస్థ కాదని చెబుతూ, వారి నాయకత్వంలోనే నడుపటం!

♦ ♦ ♦

రష్యాఆక్రమిత తూర్పుజర్మనీలో "నలంటీరుదళాలు" అను పేరుతో, రష్యాజర్మనీలో పునరాయుధ ధారణోద్యమాన్ని పూర్తిచేసింది. ఇలాచేస్తూనే పశ్చిమజర్మనీని పునరాయుధీకరణంచేయాలనే మిత్రరాజ్యాలయోచనలను రష్యా ఖండిస్తూవుంది.

♦ ♦ ♦

రష్యాచేతిలో ఖైదీలుగావున్న 20,000 మంది జపాన్ సైనికులను, చైనా రంగంలో అవసరమైతే ప్రయోగించడానికి రష్యా వారికి బాగా తర్ఫీదునిస్తున్నదని వాషింగ్టన్ సాలనుబట్టి అమెరికాను తెలియచేస్తోందట.

# నెల్లూరు ముచ్చట్లు

— విమర్శకుడు —

## ఇంటర్ ఫలితాలు

ఈసంవత్సరం వి. ఆర్. కాలేజి ఇంటర్మీడి యట్ ఫలితాలివి.

| | I. Sc. | I. A. | మొత్తం |
|---|---|---|---|
| మొత్తం పార్టులకు హాజరైనవారు | 243 | 88 | 331 |
| పూర్తిగా ప్యాసై నవారు— | 79 | 29 | 108 |
| నూటికి దామాషా | 33 | 33 | 33 |

పార్టులవారీగా

| సబ్జక్టు | పరీక్షకు హాజరైనవారు | ప్యాసైనవారు | నూటికి దామాషా |
|---|---|---|---|
| ఇంగ్లీషు | 379 | 194 | 51 |
| తెలుగు | 315 | 226 | 72 |
| సంస్కృతం | 16 | 16 | 100 |
| హిందీ | 32 | 15 | 47 |
| తమిళం | 15 | 9 | 60 |
| లెక్కలు(ఎం. పి. సి.) | 115 | 78 | 54 |
| [illegible](సి. బి. జడ్.) | 72 | 25 | 35 |
| బయాలజీ | 26 | 15 | 58 |
| హిస్టరీ, లాజిక్ | 19 | 8 | 42 |
| హిస్టరీ,లాజిక్,సివిక్స్ | 69 | 29 | 42 |

ఈ సంవత్సరం ఇంటర్ ఫలితాలు మరీ అధ్వాన్నంగా వుంటాయని కాలేజీ ఉపాధ్యాయులు అనుకొంటుండినారు. కాని ప్రిన్సిపాల్ సచ్చిదానందంగారి పుణ్యమా అంటూ జరిగిన బ్రహ్మాండమైన సమ్మె సంవత్సరాన్ని తప్పిస్తే గత నాలుగైదు సంవత్సరాల ఫలితాలకంటె యీసంవత్సరమే కొంత మెరుగుగా కనిపిస్తుంది. గతసంవత్సరం నూటికి 32 మంది, అంతకుముందు సంవత్సరం నూటికి 31 మంది మాత్రమే ఉత్తీర్ణులయ్యారు.


శ్రీ

## వాణీ ట్యుటోరియల్ స్కూల్

51, [మండపాలు] ఆచారివీధి — నెల్లూరు

(1) ఎస్. ఎస్. ఎల్. సి. (అక్టోబరు అండ్ మార్చి).
(2) ఆంధ్ర మెట్రిక్యులేషన్.
(3) జూనియర్ మెట్రిక్యులేషన్ —లకు శ్రద్ధతో ట్యూషను యివ్వబడును. అనుభవము గల ఉపాధ్యాయులు గలరు.

Good Results every time.

* అర్హతగలవారికి మెట్రిక్ లో చేర్పించబడుదురు.
* పోస్టల్ ట్యూషన్ కూడ యివ్వబడును.

Enquire in person or send
3 As., Stamps to:-
D. SREENIVASARAO – Director.


కావలిగిరి డి॥ ము॥ కోర్టులో

అసలు నెం 7 / 1951 రు.

వేమూరి బసవయ్య ... —వాది.

(1) ఏటుగంటి కోటయ్య – జడదేవి (2) కన్నూరు రంగనాయకులు – నర్రవాడ —ప్రతివాద్లు.

ప్రతివాదులకు యిందువల్ల తెలియజేయునది యేమనగా:– మొండ్లి చినకొండయ్యకు మీరు 20_11_48 తేదిన రు 400/- లకు వ్రాయించి యిచ్చిన ప్రాంసరీనోటును 20_12_48 తేదిన వారి అర్హుడనైనా నేను పై [illegible] దావా చేసి [illegible] 26_6_1951 తేదికి వాయిదా వేసియున్నారు. [illegible] అక్షేపణలు వున్నయెడల ఆ [illegible] కోర్టువారికి తెలుపుకొనవలెను. లేని [illegible] పార్టీ చేయబడును.

—చీమకుర్తి వెంకటసుబ్బయ్య శాస్త్రి, వాదిఅడ్వకేటు.

## దోర్ణా-100 పుట్లు

ఒక చిత్రమయిన గమయం వినవచ్చింది. ఇది మాకు కేమ నమ్మకేకున్నాము.

రైతులకే విత్తనాన్ని మిల్లుచేసి ఇచ్చేట్లు అవకాశం కల్పించటం విపరీతాన్ని కోరడం, అను మతించడం, దుర్వినియోగం అరికట్టటం అవసరం దుర్భరశ్రమాధికం.

ఈ సందర్భంలో దోర్నా బలరామిరెడ్డిగారి చేన 100 పుట్లు పండినాయని శాలూకా కరణం మిల్లులో చేసియిచ్చేటట్లు కట్టేరు పత్రికలు యిచ్చారు. అసలు రైతు కంట్రోల్కు ధాన్యం కొడవలూరు జగలక్ష్మి రైసుమిల్లులో ధాన్యం చేసియిచ్చేటట్లు ఏర్పాటు. యిది అట్లా కాదు. బుచ్చిరెడ్డిపాళానికి సమీపంలో సిద్ధీపురం, బుచ్చి, కోవూరు, నెల్లూరు, కొడవలూరు, పూటుకూరు, పద్మనాభునిసత్రం, అల్లూరు, కావలి ఈ మిల్లన్నీ దాటుకొని విందురూరు తాలూకాలో సముద్రపు ఒడ్డున ఉప్పుకాలువ మీద రవాణా కావటానికి అవకాశంవుండే కరేడు రైసుమిల్లుకు పర్మిట్ ఇవ్వడం ఆశ్చర్యం, అద్భుతం, అసందర్భం, అనవసరం, అసహ్యముగా కనిపిస్తున్నది.

ఈ సంఘటనవల్ల ఎన్నివందల పుట్లయినా జిల్లా దాటిపోవడానికి అవకాశంవుంది. ఒక వందపుట్లకు రు 30,000 ల ఆధికంగా వస్తుంది. అలాంటప్పుడు "లెమ్మకైనా తగులు నిమ్మ తగులు" అన్నారు. ఎన్ని వందల పుట్లు దాటిపోయునవో? చెకింగ్ ఏది? చెకింగ్ ఎట్లా సాధ్యము?

కలెక్టరుగారు యీ పనిచేసినందుకు మా అసమ్మతిని మాదిరసదస [illegible], [illegible] —, [illegible] —,


## FAILED STUDENTS!

NOTE!!

B. A., and INTER failed students can now easily secure a pass in the September 1951 Examination.

Join To-Day.

THE NELLORE TUTORIAL COLLEGE,
53, Subedarpet – Nellore.

Efficient Coaching — Individual Attention,
Brilliant Results



శ్రీ

## కస్తూరిదేవి విద్యాలయం

హైస్కూలు పోస్టుగూడా జూన్ 21 తేదీన తెరవబడును. కొత్త అడ్మిషన్లకు దరఖాస్తు చేయవలెను.

— ❀ —

బాలబాలికల హైస్కూలు విద్యాలయము జూన్ 20 తేదీ లగాయతు తెరవబడును. కొత్తభవనముకూడా పూర్తి అయినవి. కావున, మొదటినుంచి విద్యార్థినులకు స్కూలులోను, హాస్టలులోను తగినంత స్థలం కలదు. కాబట్టి స్కూలు, హాస్టలులో చేరగోరు విద్యార్థినులు ముందుగానే దరఖాస్తులు పంపుకొని సీటు రిజర్వుచేసుకొండి.

—పొణకా కనకమ్మ.
(ఫౌండరు)


దృఢంగా తెలియజేస్తున్నాము.

ఓ జిల్లా రైతు సంఘాధ్యక్షుడా! తెల్లతెల్లబోయి అంటావెందుకయ్యా. స్పష్టంగా అమలు కావలసిన మాట చెప్పలేవా.

## విడవలూరు హైస్కూలు

సంతోషవార్త: శ్రీ పేరా సుబ్బరామిరెడ్డి మేనకూరు సుందరరామిరెడ్డిగారలు కలిసి 30 వేల రూప్యం, 5 యకరముల పొలము, జిల్లా బోర్డుకు సమర్పించి పరిశాస్త్ర ల యిచ్చారు. హైస్కూలు ఈసంవత్సరం నాల్గవఫారంతో ప్రారంభిస్తారు. చుట్టుపక్కల పిల్లలు చేర గోరుచున్నారు చిన్నప్పాటికి.

ప్రారంభానికి అందరికి సాధ్యమా? అం టారు కెట్టి గోపాలకృష్ణారెడ్డి.

## ముత్తుకూరు హైస్కూలు

8,000 జనాభా, చుట్టుపక్కల బంగారు పంటనగల్గే గ్రామాలు. రాష్ట్రానికంతటికీ పనిని పుట్టించే ఉప్పుకొటారు, టెలిగ్రాఫ్ సబ్ పోస్టాఫీసు, పోలీసుస్టేషన్, చిన్నటివరకు డిస్ట్రిక్టు కానిస్టాబు ఆఫీసు, ఫారెస్టు రేంజరు ఆఫీసు, ఆయుర్వేదఆసుపత్రి, సబ్‌రిజిస్ట్రార్ఆఫీసు, హైకోర్టుజడ్జీలు—మున్నగు పెద్దతలకాయలుగలిగిన, ఆఫీసర్లందరిని కూడా ఆకర్షించగలిగిన ఆరోగ్యమైన వాతావరణం, ఏనాటికైనా కూడూరుతో నావా వ్యాపారం చేయగల్గిన ఉప్పుటేరు ముఖద్వారము మున్నగు సౌకర్యములుగల్గిన ఈ ముత్తుకూరులో ఈనాటి వరకు హైస్కూలులేకుండటం విచారనీయం. ఈనాటికి హైస్కూలు కమిటీఏర్పడి విరాళాలకు పూనుకోవడం సంతోషకరం. గ్రామస్థులు రు 15,000 ల వరకు పట్టీ వేశారట, రు10,000 లకుపైన విరాళమిచ్చినవారి పేరట హైస్కూలుకు అంకితం చేస్తామంటున్నారు. ఇంతమాత్రం విరాళమిచ్చే దాతలు ఈఫిర్కాలో లేరా! సిగ్గు సిగ్గు!!

లక్షలాది ధనాన్నేగాక బుద్ధి విధానాన్ని కూడా ఆర్జించిన దామరమడుగు వెంకటసుబ్బా రెడ్డిగారి కుమారుడు రంగారెడ్డి ఏమంటాడు? [illegible] మనుష్య [illegible] రామయ్య గారం [illegible] స్వతంత్రాలను [illegible] పోలా [illegible] రామానందయోగిగారి [illegible] చిన్న మున్నగు అను [illegible] కుప్పులని కొల్పు [illegible] కుమారునికి జాతిక [illegible]?

కాలువలకేరు. జూను తే 15 న లోపల దాతలు తమపేరును కమిటీకి తెలుపవలసియు న్నది. కమిటీవారు తే 16 న సమావేశంలో నిర్ణయం తీసుకుంటారు. దాతలారా! వచ్చి కూడండి. తొందరేవం. ఎప్పుడంటే అప్పుడు దాతకు సాత్రత్వము లభించదుగదా!

చివర విమర్శలో:- ఈపూరు బలరామరెడ్డి నెల్లూరు సుందరరామిరెడ్డిగారలు ఆలోచిస్తున్నారట.

కామటూరు లింగారెడ్డిగారు ముత్తుకూరులో హైస్కూలు స్థాపించవలసినదనే తీర్మానాన్ని కూడా జిల్లాబోర్డుకు పంపిరున్నారు.

## పెన్నకు నీరు

కడప, మైసూరు, ప్రాంతాలలో వర్షాలు కురిసినందువల్ల గత తే 31 న నుండి పెన్నకు నీళ్లు వచ్చినవి. మధ్య మధ్య నెల్లూరు ఆనకట్ట మీద రాకపోకలు బంద్ అవుతున్నవి. తే 7 న సాయంత్రం ఆనకట్టమీద 2.7 నీళ్లు పారుతు న్నవి. సంగమంవద్ద లెక్కలుపట్టినట్లుగా ఇం కొక అడుగు నీరు పొంగవచ్చును. చిన్న అలిసం ఆనకట్టమీద ట్రాఫిక్ నిల్చిపోయింది.

కలిగిరి చెరువు 19 [illegible] నీటిమట్టమున్నది. 6 తేది నుండి నెల్లూరు చెరువుకు కూడా నీరు వద లివారట. తే 6 వ జాఫర్ సాహెబ్ కాలువకు నీరు వదలి తిరుగా బిగించారు. ఇవి దూర ప్పు నీళ్లుగా కనిపిస్తున్నవి. కాలువలు రిపేర్లలో నున్నందున నీళ్లను పోగొట్టకుండా తక్షణం అన్ని కాల్వలను, చెరువులను నీళ్లు ఇవ్వడం మంచిది. గోదావరి కాలువలు రిపేరుకు ఒకమాసం మాత్రమే అవకాశంయిస్తారు. కారణం కాలువంతా ఒకరికే కంట్రాక్టు ఇవ్వకుండా కొద్ది కొద్ది భాగాలుగా ఇచ్చినందువల్ల త్వరగా రిపేరు పూర్తి అవుతుంది. ఏమయినా నీళ్లను పోగొట్ట కూడదని మాఅభిప్రాయము.

## వాకాటి వీరారెడ్డిసత్రం

బొద్దవారిపాళెం, కోటంరెడ్డి రామిరెడ్డి గారు సత్రానికి రు 1,116 లు ఇవ్వదలచు కొన్నట్లు తెలిపినందుకు సంతోషం.

శ్రీ తిరకోటారెడ్డిగారు పదివేలలో ముందుగా ఏడు వేలు రేపో ఎల్లుండో బయలుదేరను న్నది.

వాగ్దానముచేసిన దాతలు తమ విరాళాలను వెంటనే శ్రీ రెడ్డిగారి అధ్యక్షవద్దకు పంప ప్రార్థన.

## చిత్ర సమీక్ష

[ 6 వ శీర్షికరక ]

వుంటో: గౌరిని రాజు కలుసుకుంటాడు వనంలో. తనతోనే వుండిపొమ్మంటాడు. గౌరి యియ్య కొనకుండా వెళ్లిపోతుంది. ఆ సమయంలో ఆమె పాదరక్ష ఒకటి పడిపోతుంది. రాజు దానిని తీసుకొని, పరిపరివిధాలాడి, పుదితాప సంతైవుంచి పూజచేస్తాడు. తన ప్రియురాలను కనుగోజేటానికి, ఆపాదరక్ష ప్రమాణపు పాదం గల అదవారినందరిని పరీక్షించి పంపుతాడు. ఇలాటి అనాగరికమూ, పురాణాలలో సైతం అరుదైన ఎన్నో సంఘటనలతో కూడివుంది యీ చిత్రం.

కొత్తగా చిత్ర రంగానికొచ్చిన కృష్ణ కుమారి చాలా బాగా నటించింది. ప్రథమ ప్రయత్నంలోనే తారాపథాన్నందుకున్న యీమె నోదరి జానకి నటనతో పోల్చదగిన అంశం ఒక్కటీకూడాలేదు యీమె నటనలో. రామశర్మనటన ఆసహజంగా, స్టేజీగావున్నది.

సాంకేతికంగా- లైటింగ్ సంతృప్తికరంగా లేదు. సంగీతం వ్యాప్తమంగా లేకపోయినా, వినసొంపుగా మార్చినారు. ఒకటి రెండుపాటలు బమ్మగా [illegible].

పూర్తి పరిణామంలో చిత్రంగా ఆమంచర్ల [illegible] వినిపిస్తాను కేంద్ర!

# చిత్రజగత్

తారల పరిచయం

## కృష్ణకుమారి

'ఆమంచర్ల'

తెలుగు తెరకు పరిచయమైన తారల్లో ఈమె ఒక ప్రత్యేకమైన నటి అని చెప్పవచ్చును గదా? కానీ కృష్ణకుమారి విషయంలో వుండే విశేషం ఒకటి! ఆమె నటించిన చిత్రం ఒక్కటి విడుదల కాకముందే అనన్య సామాన్యమైన ప్రసిద్ధి సంపాదించుకొన్నది. అందుకు నిదర్శనం, కృష్ణకుమారి పేరు వ్యాప్తి పొందడమే కాదు. ఒక్క సంవత్సరంలో ఎన్ని చిత్రాలలో నటిస్తున్నదో చూడండి. అందులోనూ ఒక్క తెలుగుభాషలో మాత్రమే కాదు సుమండీ! తెలుగు, తమిళం, కన్నడం - మూడు భాషల్లోనూ కృష్ణకుమారి నటిస్తోంది.

ప్రస్తుతం తమిళనాడు టాకీస్ వారి "నవ్వితే నవరత్నాలు" విడుదలైంది. అందులో కృష్ణ ఎంత హృదయంగమంగా నటించిందో చెప్పనవసరం లేదు కదా! చిత్రం పేరే చెబుతోంది - అందులో నటించడానికి ఎంత తెచ్చుకోవాలో! "నవ్వితే నవరత్నాలు" - అంటే రత్నాలు రాలే లాగున నవ్వాలి. ఆ నవ్వుతో ప్రేక్షక హృదయాలలో వెన్నెలలు విరజిమ్మాలి.

రత్నాల నవ్వులే కాదు హృదయాలు కరిగించేలాగున సంతాపం అభినయించడంలో కూడా కృష్ణకుమారి ప్రతిభావంతురాలు. అభినయ కౌశలం ఆజన్మ సంసిద్ధమై వుండగా ఏ రసాన్ని పోషించలేదు? ఏ భావాన్ని ప్రకటించలేదు?

నటనా కౌశలం కలిగిన తెలివైన నాయిక కావటం చేతనే కృష్ణకుమారి ఈ రోజు ఇన్ని చిత్రాలలో నటిస్తోంది.

ఏ. వి. యం వారి "గుణసాగరం" అనే కన్నడ చిత్రం, వారిదే "తోఢనై" అనే తమిళ చిత్రం, భారతలక్ష్మీ వారి "ప్రియురాలు" అనే తెలుగుచిత్రం, నవయుగా వారి తెలుగుచిత్రం ఒకటి, ఇన్నిటిలో ప్రధాననటిగా నటిస్తోంది. తెలుగు తమిళ భాషల్లో తయారవుతూన్న "పుదుమలర్" అనే మరో చిత్రంలో కూడా కృష్ణకుమారి నాయికపాత్రను పోషిస్తోంది. ఇన్నీ చెప్పి అసలు "మంత్రదండం" సంగతి మరచిపోయాటేమిటి!

అవును - "మంత్రదండం" లో కృష్ణకుమారి ఉదంతం - అని ఒకసారి "జమీన్‌రైతు" లో వుందికూడా.

"హెరాల్డ్" అనే ఆంగ్లపత్రికనుండి ప్రకటింపబడ్డ ఆ వృత్తాంతంలో "మంత్రదండం" షూటింగుకు సరిగ్గా వెళ్లకుండా కృష్ణ, నిర్మాతలకు కష్ట నష్టాలకు గురిచేస్తున్నదని వ్రాశారు.

కాలక్షేపానా, "మంత్రదండం" నిర్మాతలు ఇరవైవేలు నష్టం అయ్యిందంటూ కృష్ణకుమారికి నోటీసు పంపారు? ఆమె లేకుండానే ఏదో ఎత్తుగడతో చిత్రం పూర్తిచేద్దామని యూహించారు.

కాదు, కాదు, మనసులో దురుద్దేశం పెట్టుకొని రిహార్సలు సాగపెట్టి రాత్రి 12 గంటలకు రమ్మంటే పరువు మర్యాదలుండే నాయిక లొంగిపోతుందా? లొంగలేదు గనుకనే నాటక మాడుతున్నారు. - లొంగిపోయిందేమో లేదులే. ఏనాటికైనా మంచీచెడ్డలు తెలియకపోవు - కృష్ణకుమారితో రాజీచేసుకొని "మంత్రదండం" పూర్తిచేయకపోరు.

కృష్ణకుమారి అచిరకాలంలో అనన్య సాధ్యమైన పేరు ప్రఖ్యాతులు సంపాదించుకోగల తార. చదువు, సంస్కారాలు ఉన్నాయి. నాట్యం చక్కగా తెలుసు. అన్నిటికంటె ముఖ్యంగా లావణ్యమైన రూపు రేఖలు, అందుకుతగిన అభినయ ప్రావీణ్యం పుట్టుకతో వచ్చాయి. కృష్ణకుమారి మహోజ్వల భవిష్యత్తులో పైకిరాగలననటానికి సందేహమేమిటి?



'మంత్రదండం' లో శ్రీమతి కృష్ణకుమారి

## పల్లెటూళ్ళు

(4 వ పేజీ కొరవ)

### సర్వేపల్లి వార్తలు

**తపాలాసంచులు:** బస్సులలో తపాలా సంచులు పంపుచున్నారు. వాటిని పెట్టుటకు ప్రత్యేకమైన చోటు లేనందువలన ప్రయాణీకులు వాటిమీదకూర్చొని పుస్తకాలు మొదలగు ముఖ్యవస్తువులు నలిగిపోతున్నవి. తగిన సౌకర్యం కలుగజేస్తే బాగుంటుంది.

◆ ◆ ◆

**స్టాంపు వెండరు:-** మా వూరికి 15 మైళ్ల లోపల స్టాంపులు దొరకవు. ఒక రూపాయి స్టాంపు గావాలన్నా రెండు రూపాయలు ఖర్చు పెట్టుకోవలసివుంటుంది. ఒక స్టాంపు వెండరును యిచ్చట ఏర్పాటుచేస్తే మాకేగాకుండా చుట్టు ప్రక్క గ్రామాలవారికికూడా చాలా సౌకర్యముగా వుంటుంది.

◆ ◆ ◆

**పోస్టాఫీసు:-** సర్వేపల్లి బ్రాంచి ఆఫీసును డెలివరీ ఆఫీసుగా మార్చవలెను. చుట్టుప్రక్క 15 మైళ్లలోపల టెలిగ్రాం, సేవింగ్సుబ్యాంక్ సౌకర్యాలులేవు. ఇవి వెంటనే కలిగించడం చాల అవసరం.

◆ ◆ ◆

**వనమహోత్సవము:-** నాటిన సమయంలో తప్ప నాటిముఖాన నీళ్లుజల్లిన దిక్కులేనందున చెట్లేమీ నిలువునా ఎండిపోయాయి. కానివాటి చుట్టు నాటినకంపమాత్రం ప్రజలకు యిబ్బంది కలుగజేస్తున్నది. ఇందుకేనేమో మన్షీ వనమహోత్సవ కార్యక్రమం తలపెట్టింది!

—ఓ. వి.

## రైతులోకం

(9 పేజీ కొరవ)

నిలువనంతవరకు కో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీలు సొంత 'ప్రాసెసింగ్ ప్లాంటు' లను కలిగివుండవలెనని మా అభిప్రాయము.

ఫిక్స్‌డ్ కేపిటల్‌కు అవసరమైన డబ్బు 20 ఏండ్లలోగా చెల్లించేటట్లు అప్పుగా ఇవ్వడానికి ప్రభుత్వమే ఏర్పాటుచేయాలి.

ప్రాంతీయ మార్కెటింగ్ సొసైటీలు రాష్ట్ర మార్కెటింగ్ సొసైటీలకు అనుబంధింపబడాలి. రాష్ట్ర మార్కెటింగ్ సొసైటీలు అఖిలభారత మార్కెటింగ్ అసోసియేషన్ క్రిందికి రావాలి.

## రైతు పంచాంగం

**గమనిక**

అంగారకుడు, వృషభ, మిథున, కర్కాటక రాసుల సంచారకాలమున, యామ్యోత్తర స్థానిక పరిపాలకులకు మార్పులు కలుగవచ్చును.

**వర్షం**

జూన్ నెల 8,9,10. తేదీలలో, కటకరాశిన చంద్ర శుక్రులు కలయికవలన. వర్షం కురిసియోగము.

**ఉదయాస్తమయములు**

జూన్ నెల 10 తేదీనుండి 19 తేదీవరకు ఉ॥ గం॥ 5-83 అ॥ గం॥ 6-24.

**జూన్ నెల తిథులు**

| | | | | |
|---|---|---|---|---|
| 9 | శని. | పంచమి | తె | 4-44 గం॥వ |
| 10 | ఆది. | షష్టిక్షయ తి. | | |
| 11 | సోమ. | షష్టి | ఉ | 5- 5 గం॥ |
| 12 | మంగళ. | సప్తమి | ,, | 6-38 గం॥వ |
| 13 | బుధ. | అష్టమి | ,, | 6-29 గం॥వ |
| 14 | గురు. | నవమి | ,, | 6- 3 గం॥వ |
| | | దశమి | తె | 5- 0 గం॥ |
| 15 | శుక్ర. | ఏకాదశి | ,, | 3- 3 గం॥వ |

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి





IN THE COURT OF THE
DISTRICT MUNSIF OF CHITTOOR
O. S. 399 of 50 E. P. 517 of 60
(1) V. A. Rajagopalachetti (2) V. T. Thangaveluchetti —Plaintiffs (D H.)
C. S. Murugesa Mudaliar
—Defendant (J D.)
Sale of the defendants property will be held on 11-6-51 at the COURT HOUSE.
—P. R. Srinivasachari,
Advocate for Plaintiffs.



### ప్రకటన

మా కక్షిదారురాలున్నూ - వెంకటసుబ్బయ్య భార్యయున్నూ అయిన శాఖమూరు వెంకట సుబ్బమ్మ తరఫున నోటీసు:- ఆత్మకూరు తా॥ అప్పారావుపాళెం కాపురస్థుడు చంద్రా వెంకట సుబ్బయ్య తన కుమార్తెయగు శాఖమూరు వెంకటసుబ్బమ్మకు సదరు గ్రామంలోని పడమటి వీధిలో తన తాలూకు పైకప్పుతగ్గెరా సామానుతోసహా 2 ఇండ్లున్నూ - సర్వే నెం 84-1-B రులో దక్షిణపుపంపు షుమారు ఎ 0-96 ట్లు భూమిన్ని 19-7-50 తేదిగల సెటిల్‌మెంటు పత్రముద్వారా పట్టుపమ్మకమైన హక్కును సంక్రమింపజేసియున్నాడు. కనుక సదరాస్థిని సదరు చంద్రా వెంకటసుబ్బయ్యవల్ల యెవ్వరు కొనకూడదని యిందువల్ల తెలియజేయడమైనది.

—కోట శ్రీనివాసరావు—అడ్వకేటు.

నెల్లూరు, 5-6-51.



సమ్మకమయిన నగలవర్తకులు

**గుండ్లూరి పేరారెడ్డి**

చిన్నబజారు - నెల్లూరు.

మీకు కావలసిన నగలు సిద్ధముగా తయారు చేయబడి యున్నవి. లేనివి ఆర్డరు యిస్తే వెంటనే చేసి యివ్వబడును.



**కుష్ఠు బొల్లి**

వగైరా మేహ మచ్చలు—సెగ—సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స.

క్యాటలాగు ఉచితం.

జి. వి. రెడ్డి & కో., [రిజిష్టర్డు]

"ఆయుర్వేదాశ్రమము"

గోపాలపురం :: తూర్పుగోదావరి.



**గనోక్వైల్**

అన్నిసెగలకు గంటలలోగుణము

# నక్షత్ర ఫలితాలు

జూన్ 10 నుండి 14 వరకు

గ్రహస్థితి:— ర. వృషభం; చం. కర్కాటకం, సింహం, కన్య; కు. వృషభం; బు. వృషభం; గు. మీన; శు. కర్కాటకం; శ. కన్య; రా. కుంభం; కే. సింహం.

ఈవారం:— 10–14 తేదీలు దేశమునకు శాంతి సౌభాగ్యములను చేకూర్చును. ఈనెల 13 మధ్యాహ్నం గం॥ 1-5 నుండి జూలై 8 మధ్యాహ్నం గం॥ 11–38 వరకు బుధుడు అస్తమించును: దీని ఫలితంగా ప్రపంచక్షేమమునకు ప్రభుత్వములు ప్రయత్నించగలవు. ఈనెల 14 తేదినుండి, వృషభరాశిలో, బుధునకు ముందు కుజుడు 6 డిగ్రీల 39 లిప్తల కాలమురోగా మనము ప్రారంభించి జూలై 8 తేదీవరకు, బుధుడు కుజుని యతిక్రమించగలడు; దీనిఫలితంగా మార్కెటు ధరలు పెరగగలవు వెండిధర ముఖ్యంగా పెరుగును.

జూన్ 10:— ఎండతీవ్రతయుండును అచ్చటచ్చట వర్షములుపడును—

జూన్ 11:— అచ్చటచ్చట వర్షములుకురియును. మార్కెటు ధరలు మందముగానుండును.

జూన్ 12:— వాతావరణ పరిస్థితిలో మార్పుయుండదు, మార్కెటు ధరలు పెరుగును.

జూన్ 13:— వాతావరణ పరిస్థితిలో మార్పు యుండదుగాని, చాలాచోట్ల సామాన్య చిను కులుమాత్రము పడవచ్చును—మార్కెటు ధరలు మొదట చురుకుగా ప్రారంభించి చివరకు మందగించును వెండిధర పెరుగును.

జూన్ 14:— వర్షముకురియును—ధరలు మందముగాయుండును.

* పైవారంనుండి శుక్రవారం మొదలు గురువారం ఆఖరువరకు వ్రాయనుద్దేశించితిమిగాని, ఈవారం ఆదివారంనుండి గురువారం ఆఖరువరకే ఫలితములు వ్రాయబడినవి.

## మేషం

(అశ్విని, భరణి, కృత్తిక 1 పా.)

ఈ వారంలో మీకు గ్రహబలం సామాన్యంగాయుంది. స్థిరాస్తులను కొనే ప్రయత్నాలను వారం ప్రారంభంలోనే పూర్తిచేయడం మంచిది. డబ్బుకోరకు తమముతో నరకురంలేదు. కార్యభారములవల్ల ఆరోగ్యమంత అనుకూలంగాయుండదు. కుమారులు, మీకు సమయానికి మంచి సలహాల నివ్వడంవల్ల మేలు చేకూరుతుంది.

అశ్విని వారికి 13-14, భరణి వారికి 10-14, కృత్తిక వారికి 11-14 తేదీలు అనుకూలములు.

★

## వృషభం

(కృత్తిక 2-3-4పా, రోహిణి, మృగశిర 1-2పా)

అనేక కార్యక్రమాలలో మునిగియున్నప్పటికీ, ఈ వారం కొంతవరకు విశ్రాంతి దొరుకుతుంది. బంధుమిత్రులను కలువగలరు. విద్యార్థులు పరీక్షలలో జయమును పొందగలుగుతారు. ఉద్యోగాదులందు అభివృద్ధి గోచరిస్తుంది. స్పెక్యులేషన్ వ్యాపారం అంతగా లాభించదు. బుణ భారము కొంతవరకు తగ్గించుకొనగలుగుతారు.

కృత్తిక వారికి 11-14, రోహిణి వారికి 10-12-14, మృగశిర వారికి 10-13 తేదీలు అనుకూలములు.

★

## మిధునం

(మృగశిర 3-4పా. ఆర్ద్ర, పునర్వసు 1-2-3పా)

ఈవారం గ్రహబలం చాలా అనుకూలంగా యుంది. గతంలో సంభవించిన అనేక వ్యతిరేకతలు క్రమశః తొలగిపోగలవు. బుణబాధమాత్రము యుంటుంది. యింకను కొత్తగా బుణం చేయకండి. లోగడ పెట్టుబడిపెట్టిన వ్యాపారములయందు లాభము కనపడును. విందులలో పాల్గొంటారు. పరిష్కారములు ఈ వారం లోనే ముగించుకొనుట క్షేమకరం కాగలదు.

మృగశిర వారికి 10-13, ఆర్ద్ర వారికి 10-11-14, పునర్వసు వారికి 10-11-12 తేదీలు అనుకూలములు.

★

## కర్కాటకం

(పునర్వసు 4 పా, పుష్యమి, ఆశ్రేష)

స్నేహితులనుంచి, పరిచయులనుండి గతంలో ఆశించిన ఫలితములను యీ వారం పొందగలుగుటచే ఎక్కువ ఉత్సాహమును పొందెదరు. దూరపు ప్రయాణములు చేయవలసివచ్చును. క్రింది ఉద్యోగస్థులలో మీయందు గౌరవము హెచ్చును. శుభకార్యప్రయత్నములు నెరవేరగలవు.

★

## సింహం

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)

దుడుకుగాని కుటుంబములోగాని ఆరోగ్యం విషయంలో ఏమాత్రము ఆందోళనచెందనవసరములేదు. గత వారంలోకన్నా ఆదాయం పెరిగే సూచనలు గలవు. స్థిరాస్తి మార్పు ప్రయత్నాలు ఎటూ తేలవు. స్వయంకృషివల్ల పైకివచ్చే ప్రయత్నాలు నెరవేరగలవు. ఉద్యోగ వ్యాపారాదులయందు అభివృద్ధిసూచనలుగలవు.

మఖ వారికి 13-14, పుబ్బ వారికి 10-14, ఉత్తర వారికి 11-14 తేదీలు అనుకూలములు.

★

## కన్య

(ఉత్తర 2-3-4 పా. హస్త, చిత్త, 1-2 పా.)

సంతానంయొక్క ఆరోగ్యమును గురించి కొంతవరకు వ్యధపడుదురు. సత్కార్యములను చేయుటలో ఉత్సాహమును జరపెదరు. కాని బాహ్య వాతావరణ పరిస్థితులన్నియు చికాకును కలిగించును. పితృ సంబంధమైన బంధువులనుండి విచారకరమైన వార్తలను వినగలుగుతారు. ఉద్యోగ వ్యాపారాదులయందు. వ్యతిరేకుల అడ్డంకులు తొలిగే సావకాశములుగలవు.

ఉత్తర వారికి 11-14, హస్త వారికి 12, చిత్త వారికి 10-13 తేదీలు అనుకూలములు.

★

## తుల

(చిత్త 3-4 పా. స్వాతి, విశాఖ 1-2-3 పా.)

పుణ్యతీర్థములందు స్నానము దేవదర్శనములభించును కాని మనశ్శాంతిమాత్రము కాయముండదు. ఇతరవిధములైన చిక్కులెన్నియున్నప్పటికి ఈవారం మధ్య భాగమునుండి ధనాదాయము పెరుగుటచే కొంతవరకు స్థాయిచిక్కగలదు. స్పెక్యులేషన్ వ్యాపారంలో కలిసిరాకుండి.

చిత్త వారికి 10-13, స్వాతి వారికి 10-11-14, విశాఖ వారికి 10-11-12 తేదీలు అనుకూలములు.

★

## వృశ్చిక

(విశాఖ 4 పా. అనూరాధ, జ్యేష్ఠ)

సంఘంలో కీర్తి ప్రతిష్టలు పెరుగుటయే గాక, ఆదాయంకూడా పెరిగినట్లు కనబడుతుంది. ఇందువల్ల సంతోషించవలసిన విషయము ముందేదు. ధనం విషయంలో, రంధ్రములతో కూడుకున్న గట్టుగల పాలముంతకు నీరుపెట్టినట్లు తోచగలదు. భార్య సలహాను వినడం క్షేమకరం: స్పెక్యులేషన్ వ్యాపారం ఫలిస్తుంది.

విశాఖ వారికి 10-12-13; అనూరాధ వారికి 10-12-13, జ్యేష్ఠ వారికి 12-12-14 తేదీలు అనుకూలములు.

★

## ధనస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

గతంలో అనుభవించిన కష్టాలనుండి యీ వారం తేరుకొనగలుగుతారు. ఇందులకు కారణము, మొండి ధైర్యమే కాగలదు. ఇంకను కొంతకాలం యికే ధోరణిలోయుండడం క్షేమకరం కాగలదు. ఉద్యోగ వ్యాపారాదులలో అభివృద్ధి గోచరించును. స్థిరాస్తులకొరకే ప్రయత్నాలు నెరవేరగలవు.

మూల వారికి 13-14. పూర్వాషాఢ వారికి 10-14, ఉత్తరాషాఢ వారికి 11-14 తేదీలు అనుకూలములు.

★

## మకరం

(ఉత్తరాషాఢ 2-3-4 పా. శ్రవణం, ధనిష్ఠ 1-2 పా.)

గృహంలో ఆనందదాయకమైన కార్యకలాపములు జరుగును. శత్రువులుఎంతగా ప్రబలి, మీకు అపకారముచేయ బూనినప్పటికి, కట్టకొని జయములను పొందగలరు. బుణ స్తులు తొందరపెట్టుదురు ఉద్యోగవ్యాపారాదులలో దీక్షప్రయత్నములుచేసిన ఆశలు సఫలము కాగలవు. స్పెక్యులేషన్ వ్యాపారంఫలిస్తుంది.

ఉత్తరాషాఢ వారికి 11-14 శ్రవణం వారికి 10-12-14, ధనిష్ఠ వారికి 10-13-14 తేదీలు అనుకూలములు.

★

## కుంభం

(ధనిష్ఠ 3-4 పా. శతభిషం, పూర్వాభాద్ర 1-2-3 పా.)

పుత్రుల అభివృద్ధినిగురించియు, ఇందువలన మీ పరిస్థితులను గురించియు ముందు వెనుకలాలోచించవలసివచ్చును. ఈ వారంలో ఒక నిర్ణయానికిరావడం మంచిదికాగలదు. ఆరోగ్యం సామాన్యంగా యుంటుంది. స్పెక్యులేషను వ్యాపారంలో ప్రవేశించడం క్షేమకరంగాదు. వారాదిలో ప్రయాణం లాభకరంకాగలదు.

ధనిష్ట వారికి 10-13-14, శతభిష వారికి 10-11-14 పూర్వాభాద్ర వారికి 10-11-12 తేదీలు అనుకూలములు.

★

## మీనం

(పూర్వాభాద్ర 4 పా. ఉత్తరాభాద్ర, రేవతి)

వార మధ్యలో స్థిరాస్తుల పరిష్కార ప్రయత్నాలు లాభకరంకాగలవు. దూరపు బంధుమిత్రులను కలవగలరు. రాత్రులు బహిరంగ ప్రదేశములందు సంచరించవద్దు. విద్యార్థులు పరీక్షలలో ఉత్తీర్ణులుకాగలరు. ఉద్యోగవ్యాపారాదులందులేని ఉత్సాహము తెచ్చుకొనైనా పనిచేసిన కలుగవలసిన అభివృద్ధి కుంటుపడదు.

పూర్వాభాద్ర వారికి 10-11-12, ఉత్తరాభాద్ర వారికి 10-12-13, రేవతి వారికి 12-13-14 తేదీలు అనుకూలములు.

"దైవజ్ఞ"
దోనెపూడి భాస్కరమూర్తి


శాస్త్రీయమైన
భృంగామలక తైలం
*
కల్పాశ్రమము
నెల్లూరు





శ్రీ మల్లికార్జునస్వామి, కామాక్షితాయి దేవస్థానం, జన్నవాడ

యీ క్రింది ప్రదేశములలోని సాగుబడివగైరా హక్కులను ఆయా ప్రదేశములలో వేలము వేయబడును.

పెనుబల్లి : కడ్డిమాన్యం యస్ 1-30 ట్లు మాగాణి, యస్ 0-50 ట్లు తోట, యస్ 0-5 ట్లు బీడు — సాగుబడి హక్కు — 17-6-51 తేది — జన్నవాడలో పగలు 12 గంటలకు.

ములుమూడి : యస్ 1-35 ట్లు — డిటో — డిటో — డిటో

కుంకుపూరు: యస్ 160-0 ట్లు కట్టె కొట్టుకొనువాస్తు, పొదలకూరు : యస్ 700-0 ట్లు పైకాశోధనవగైరా (10 సంవత్సరములు ఒక ప్లాటు) — 20-6-51 తేది — నెల్లూరులో అయితే వారి కొట్టువద్ద ఉదయం 9 గంటలకు.

వివరములు : యీ క్రిందివారితో మాట్లాడవలెను.

— సేనకూరు బలరామిరెడ్డి - మేనేజింగ్ ట్రస్టీ.

# ☆ చిన్న కథ ★

(2 వ పేజీ తరువాయి)

(2 వ పేజీ తరువాయి)

కొంటున్నారు. ఇంతలో వరసమ్మ వచ్చింది. పిల్లు వాదులాడుకోటంవినింది.

ఏం తోసెమ్మ నేను ఇంత దాకా సంగా మిమ్మల్నీ పూళ్ళో తకరారికిబోమ్మంటే ఇట్టు వాదులాడుకొంటున్నారే, యీపూటగూడ పస్తుంటారా ఓసెమ్మి కొన గుటుకు ఆరచకా స్తున్నారే. పొద్దుబాదంటే నెత్తిమీద కొస్తాం దకే. ఎప్పుడుపోయి మీరు కూడు దెస్తారు చెప్పండి అనింది వరసమ్మ.

నేను బడికిపోవాలవో యీరోజుల మంచి పాఠాలుజెప్తారు అని మూర్ఖంజేసింది రమణమ్మ.

మీరు బడికిపోతే వాటిక్కమాసి సంపా ద్యంతో ఇంటిల్లపాదికి కూడు అమరద్దా చెప్పండి కూతరా?

యీవాళ గాంధితాతపాఠం, సొరాజ్జెం మనకు ఎట్టొచ్చింది అంత చెప్తారు ఏమయినా నేను బోవాలని, మరీ మొండికేసుకొంది రమణమ్మ.

వరసమ్మకు కోపం వచ్చింది. "ఆ పాఠాలు నేర్చుకోటానికి అదెందుకమ్మా - నేనే చెప్తా సొరాజ్జెం ఎట్టొచ్చిందో" అని రమణమ్మ చేతుల్లో పలకా పుస్తకం అవతలపారేసి "సొరాజ్జెం ఎట్టొచ్చిందంటే యిట్టే" అని మూతుడు చేతి కిచ్చింది.

రమణమ్మ కన్నీళ్లుపెట్టుకొంటూ తవరానికి పోయింది.

పేరయ్య పడిపోయిన కాలు చెయ్యియీడ్చు కొంటూ ఒక పిల్లవాణ్ణి అండజేసుకొని వూళ్ళో కవళం తెచ్చుకొంటున్నాడు.

పేరయ్యకు దరని పక్షవాతంతో, పడి పోయిన కాలుచేయితో, బాగున్న పార్శ్యాన్ని గుంజుకుంటూ నడవడం, నేటి మనసంఘంలోని భాగ్యవంతుడికి పేదవాడికిగల సుస్థిరమైన వ్యత్యాసాన్ని వికారాన్ని కనబరుస్తోంది. అంతేగాదు తనతో తనబిడ్డల్ను కవళానికి వూళ్ళో తిప్పటం జూస్తే - యీఅనుకోక వుంటం తమ తరంలోనేగాక, తమ బిడ్డల తరంలోగూడా యీస్థితి తమకు తప్పదని రూఢీ చేస్తున్నాడు పేరయ్య...

బిడ్డలు అడుక్కొతిని తమ పొట్టపోసు కోడమేగాక, ఇంట్లో ఎవరు కూలబడ్డవాళ్లను పోషించాల్సిన దౌర్భాగ్యం మళ్లాసు బాధి స్తూంది.

చదవుకోటానికవసరవున్న పిల్లకాయలు అయ్య వారు చెప్పేపాఠాలు పలుకుతూంటే పేరయ్య బిడ్డలాంటి వాళ్లు, "కవళం వెయ్యండమ్మని, — కడుపుకోమంటు" కూర్చుని - పీధుల్లో పేగులు తరుక్కొని పొయ్యే అరుపులు అరుస్తున్నారు.

పిల్లలు బడికిరాకపోవటాని అయ్యవారు పిలవటానికి వచ్చారు.

ఏం పేరయ్యా ఒకరోజు బడికివస్తే ఇంకో రోజు మీ పిల్లకాయలని, అయ్యవారుఅడిగారు.

అయ్యా ఒకరోజున్నట్టు యింకోరోజుంటె గదో మా బతుకులు; ఏంజేయమంటారు? నిన్న వున్నట్టు యీరోజుల వుంటదని నమ్మకంలేక పాయనే; కవళానికిపోతే కూడు, లేకుంటె పస్తులున్నాడు పేరయ్య బాధపడ్తూ.

పరిస్థితులిట్టుంటే పిల్లల్ని బడికి తీసుకొని వచ్చి చదువు చెప్పించాల్సిన జబాబుదారీ మా మీదపెడ్తే ఏం జేయను! యీలాంటి బిడ్డలకు చదువుచెప్పేదైను ఆలోచించక పూర్ణ విద్యా పరిశాలికలు మాయిస్తుంటే ఏంలాభం? ఇంగ్లీ షుండాలా హిందీ వుండాలా, తెనుగు అరవమా ఏది వుండాలని ఏది చెప్పాలని కమిటీలువెట్టి వాదాడుకోటంలో వ్యర్థ ప్రయాస పొద్దంత. కబుర్లలో మనగతి విచారించేటక్కడికేది జేసినా అందరూ మన మనం ఏం సహాయం జేయాలన్న మన పాలకులఉద్దేశం. ఎక్కడవున్నాచిన వాళ్లకయ్యలు కాలకట్టు, మిట్టల్లో పల్లాల్లో వాళ్ళ కుప్పట్టాలు. నెత్తవం వాళ్ళ చేతుల్లా ఇంక తెగేది ఏమిటి? మనవాళ్ళు తెగాల్సింజే మనా మ్యదీయులకు పాకిస్తాను పటం యిచ్చటానికి మన నాయకులకు మనసొప్పిందిగాని, మనకు కూడు గుడ్డ దిగుల్లాకుండల్లకేసే ఉపాయం జేయటానికి మనసొప్పడంలేదు.

నిరాధారమయిన మనలాంటి వాళ్ళకోసం వచ్చిన, రాచొప్పిచ్చిన యీలాంటిపిల్లలు కవళం తెచ్చిపెడ్తే తినటం, లేకుంటె పస్తుండటం దయితే, పిల్లలకు ఏం చదువవుంది? బిడ్డల సంపాద్యంమీద ఆధారపడ్డ మీలాంటి వాళ్లకు కుంటి గుడ్డివాళ్లకు, లంగరుఖానాలు ఏర్పాటు చేసి పిల్లలకు కూడుగుడ్డయిచ్చి, వాళ్లతోపీళ్లను జేసుకేసి చదివిస్తే; అప్పుడు యీ చదువులు ఈ బర్లుకేకుంటే ఎందుకు యీబళ్లు? పసువుల కొట్టాలుగ మార్చొచ్చు పిల్లకాయలు కవళం తెచ్చుకొన్న పాటుబడికి పంపిచ్చు అంటూ వెళ్లిపోయాడు అయ్యవారు.

పిల్లలను బడికి పంపించి చదివించాలని ఆశ వరకంత, పంపిస్తే పస్తులుండాలనే ఏంగతని, నిరాశ ఇంకోవంక బాధిస్తున్నాయి, ఏంతోచక సమాధానంకోసం దిక్కులుమాస్తుంటే ఆకాశాన సూర్యుడికి అడ్డంగా ఇంద్రధనస్సు చేసి వుండటం అచ్చం మన జాతీయ జండాగా కనిపించింది పేరయ్యకు. సమాధానంకోసం ఎంతో ఆతుర్దాగా మెడను ముందుకుచాచి ఎదురుచూస్తున్నాడు. సమాధానంరాలేదు సరిగదా, మాన్సిణంగానే మరిగిపోతూంది. నిరాశలో తలవాల్చారు.

మరికాసేపటికి పేరయ్య కొడుకు వీరయ్య బడినుంచివచ్చారు. రాత్రి అన్నంలేకుండా బడికి పొద్దున్నేపోయాడు.

ఏం వీరయ్యా! అప్పుడే వచ్చినావే? బడి వొదిలిపెట్టినారా? అని ప్రశ్నించాడు పేరయ్య. ఆకలవుతుంటే అయ్యోర్ని అడిగివచ్చినా; అమ్మోవాళ్లు ఇంక కవళించాలానాయనా; ఇప్పుడు బోయిరే, అప్పుడేదెస్తారు? నాలుగిళ్లకుబోయి తిరుక్కొనేటప్పటికి పొద్దు తిరిగి పోద్దే అయ్యా ఎట్టా: ఇట్లా మాట్లాడుకొంటుండగ పేరయ్యకు యిద్దుంవద్దు నాముకు అప్పు యిచ్చివున్న వెంకయ్య, వడదు నాము వద్దను వసూలుచేసుకోటానికి వచ్చాడు మండి పడ్తా వొళ్లంత కళ్లుచేసుకొని ఏం పేరయ్యా! చెప్పిపంపినా రావడం ముగించినావే. వడ్లబాకీ ఏంజెయ్యాలని? మేము మీకు బాకీఅయినట్టు మీమట్టా తిరగాల్సినట్టుందదేజూస్తే యివ్వా రం? ఎందరు వులియ్యి? అని అప్పుచెల్లించమని గొంతుమీద కూర్చున్నాడు.

అయ్యా నాగతిజూస్తా మీరు తొందర జేస్తే నేనేం జేసేది. కాస్త నెమ్మది చిక్కితే మీకే కూలినాలిజేసి చెల్లుబెడ్తా. నీకోసం కుది రేదానా పేరాయ్! ఈ రోగం కుదిరేది నిజమే నీవు మాకు బాకీ చెల్లించేది నిజమే. బాకీ ఇంక షణంనిలపడానికిలా,

వడ్లు వరాలపాడిగ అమ్ముతుంటే వసూలుజే మకోక పోంగొట్టుకోమంటా! దొంగజేతికిచ్చిన తూము 20-0-0 లు అమ్ముతున్నారే. నిజమే అయ్యా వడ్లకు ధర మండిపోతుందని పుట్టి 300-0-0 అమ్ముతున్నారు ఇప్పుడు. మూడు వందలేందిరా పెద్దమ్మనీవు నాముకు తెచ్చుకొనింది రు 450-0-0 వందలగదో మరిచి పోయినా?

అయ్యా యీపూతలనుంచి చిక్కినబడిపోయినా.

మీ యోకిల్లా మాకేంపనోయ్ అమ్మామా చుకొస్తే మీకేంపనయ్యా. సెయ్యి కూడుతినే ప్రభువులు. అయ్యా కనుభు తో కాళీవప్పుడు గింజలిచ్చి సహాయంజేసి కడుపులోమంట చల్లా ర్చావు తలవాకట్టుపెట్టయినా మీసొత్తును సరి లంగా జేరస్తా - కాస్త తమాయించండి అని బతి మాలాడు పేరయ్య. ఎట్టకెల్లిస్తావోయ్. నీవు కూడున్న పోటునుంచి కదల్లేకపోతివి, నీ పెళ్ళాం ముంటె లేవలేనిదాయె, కొడుకును, యీచిన్న - వలకటువుకోక్కోగం జేయించాలని చదివిస్తుంటివే ఇంక అప్పువీరే ఉపాయమేదీ? యేమి పిల్ల గోడ్లే పసువులకాడపెట్టరాదో: లక్షణంగా నీకు మెతుకులుదాగి బతకటో; పెట్టుబడి గింజలు, బాకీలాక్కి చెల్లేమనోను. అన్నాడు వెంకయ్య పోసి బుణబాధ తీరుపోతుందని పేరయ్య.

ఏం యీరయ్యా వెంకయ్యగారి బర్రెల కాడికెంటు పోతా

ఆహా! నేను చదువుకోవాలవో

పస్తులుండి చదివినావు లేవోయ్. అబ్బయ్యా వురావోయ్ - పోదాం బర్రెలకాడికి అని అన్నాడు వెంకయ్య.

"అయ్యోర్ను తంతారు బడికి రాకపోతే నేను చదువుకోవాల" అని మూర్ఖం జేశాడు వీరయ్య అయ్యోరుతో నేను పశూలకాడ పెట్టు కున్నాను చెప్తాగాదా. తన్నడు లే. నేను చెప్తారా అయ్యోర్తో మా బర్రెలకాడ నీవుంటే నిన్ను తన్నడానికి అయ్యోరికి గుండెలుండా యంటా? ఆయనవుండేది మనఎడ్లకొట్లాంలో అయునే-నిన్ను తన్నిపాట ఇంక ఆయనుండేది యాడ" అని యీవిధంగా కొంత సమాధాన పరిచి కొంత వొత్తిడిజేసి వీరయ్యను తన పశూలకాడికి జేపటిగాడుగ తీసికెళ్లాడు.

ఆ సాయంత్రం పంచాయితిబోర్డు కేడి రౌడీలోనుంచి గ్రామోద్ధరణాన్ని పంచాయితి బోర్డువారికి అప్పగించమన్నారని. త్వరలో మళ్ళీ రామరాజ్యాన్ని ప్రతి గ్రామస్తుడు చవి చూస్తాడని అందుకోసం నాయకులు బాధలు పడుతున్నారని చెప్తుంటే రేడియోలోనుంచి వచ్చే ప్రతిధ్వనులు పేరయ్యకు లడుకులు గా "ఊ ఊ:" అంటి నిజమే అన్నట్టు జగాలు చెప్తున్నాయి. ——


## సిద్ధ మకర ధ్వజము
( ఔషధరాజము )

దీనిని సేవించినయెడల అన్ని మూత్రవ్యాధులు, పరిణామశూల క్షయ, అన్ని విధములైన కుష్ఠములు, కంఠవ్యాధులు, అండవృద్ధి, బోదకాలు, నాడీబలహీనము (నారికురుపు), గుదవ్యాధి, భగందరము, సమస్త వాత వ్యాధులు నశించును.

మంచి జఠరదీప్తినిచ్చును. వీర్యవృద్ధినికలిగించుటలో అసమానమైనది. ముసలితనంబాపును. జ్ఞాపకశక్తినికలిగించును. సమస్తవ్యాధులను నశింపజేయు రామబాణ ఔషధం. ఎక్కువ పథ్యములేదు. తక్కిన వివరములు మందుతో పంపబడును.

వారందినములకు సరిపడు మందు రు 10/- లగును. వి. పి. ఖర్చులు ప్రత్యేకము. రక్తపుపోటు — పక్షవాతము మున్నగు వ్యాధులకు ధారా పెండలైన మలబారు స్పెషలు చికిత్సలు చేయబడును.

—: వివరములకు :—

డా॥ జె. నారాయణయ్య, L. I. M

ది ఇండియన్ ఫార్మస్యూటికల్స్,

(గవర్నమెంటు రిజిష్టర్డ్)

నెం 155 రు, తిప్పరాజువారివీధి — నెల్లూరు.



శ్రీ వాణీ బుక్ డిపో
పబ్లిషర్సు అండ్ బుక్ సెల్లర్సు
ట్రంకురోడు — నెల్లూరు.
అన్ని విధముల స్టేషనరీసామానులు,
అన్ని రకాల పుస్తకములు దొరుకును.

మీకు కావలె అన్ని రకముల వస్త్రములు
యీ దిగువ షాపులలో
ధరలు సరసముగా దొరుకును.
శ్రీ మహాలక్ష్మీస్టోర్సు
వెంకటగిరీచీరలషాపు
ట్రంకురోడ్డు * నెల్లూరు
( మరియు )
శ్రీ వెంకటలక్ష్మీస్టోర్సు
చిన్నబజారు * నెల్లూరు.

యోగ రత్నాకరము
ఆయుర్వేదగ్రంథముల గోదావరందరు చదువదగినది
వెల — ద్వితీయసంపుటముదరు రు 13/-
ఖర్చులు ప్రత్యేకము.
డాక్టర్ ఏటూరు శ్రీనివాసాచార్యులు
రంగనాథవీధి — నెల్లూరు.

పక్షవాతమునకు
PARALYSIS CURE (REGD)
మాయిస్తారు ఆశ్చర్యంగాపనిచేస్తుంది. ఏవ్యాధి నుండి మిమ్ముల విముక్తులజేస్తుంది. మిగులుపడ నవసరంలేదు. వారంమందు రు 7/- లు.
బొమ్మా కేశవులు,
(పక్షవాతస్పెషలిష్టు) - సంతపేట—నెల్లూరు.

స్థాపితము 1920
కుష్ఠు - బొల్లి
సుఖరోగాది చికిత్సానిపుణులు
కేటలాగు - ఉచితము
రెడ్డి & కో., (రిజిష్టర్డు)
గోపాలపురం—కొవ్వూరు (గోదావరిజిల్లా,)
(వయా తిరువూరు.)

జమీన్ రైతు
సంవత్సరం చందా 10—0—0
అర్థ సంవత్సర చందా 5—0—0




# పగలు కాంగ్రెస్-రాత్రి ప్రజాపార్టీ

(1 వ పేజీ కొరవ)

కాలు లభ్యమవుతాయి. ఈ విధంగా ప్రజాపార్టీ అనుచరులుగా చేరినవారిలో అడుసుమిల్లి,కటుం బరావు ప్రభృతులున్నారు. ఈవిధంగా నాయ కులయిన వారందరూ కావాలనే ఆయారనుకో వడంకూడా కల్ల. ఎందుచేతనంటే రంగాగారే స్వయంగా కొందరిని నాయకులుగా చేసారు; వారికి నాయకత్వానికి కావల్సినశక్తి సామర్థ్యా లున్నవని వారు మరివారు వి శ్వా స పాత్రు లుగా వున్నారనిమాత్రమే!

పశ్చిమ కృష్ణాజిల్లావరకు ఈవిధంగా ఏర్ప డిన నాయకత్వం స్థానిక కాంగ్రెసు నాయ కత్వంతో సరిపోల్చిచూస్తేచాలు, తమ బలహీ నత అర్థమయింది. నేటి జిల్లా కాంగ్రెసు నాయ కత్వము పతనమయితేగాని తమకు నిలుకనీడ దొరకదని తెలుసుకున్నారు.

ఈ కారణంచేతనే పశ్చిమ కృష్ణాజిల్లానుండి రాజీనామాయిచ్చిన కాంగ్రెసు కార్యకర్తల సంఖ్య చాలాపరిమితం. ముఖ్యమయినవారంతా లోపలవుండి రాబోయే జిల్లా కాంగ్రెసుఎన్ని కల్లో పాల్గొని జిల్లానాయకత్వమును కాకాని వర్గమునుండి తప్పించాలని భగీరథప్రయత్నాలు చేస్తున్నారు. కాకాని వెంకటరత్నం, పేట బాపయ్యగార్లు రంగాగారి ఎన్నికలో ఓటు ఎటువేసెరనే ప్రశ్నే కాకుండా, ముత్తం గూర్రెపుగా రంగా, ప్రకాశంగార్లు బయటకు వచ్చి ప్రజాపార్టీ స్థాపించుకుంటే వారితో ఎందుకు కలియలేదనే వారి వాదన సారాంశం. వారిని దింపకపోతే యీజిల్లాలో ప్రజాపార్టీ ప్రాబల్యం నామమాత్రమేనని వారికి తెలుసును. అందుకే పశ్చిమ కృష్ణాజిల్లా ప్రజాపార్టీవారులు కాంగ్రెసులోనే వుంటున్నామని, పగలు కాం గ్రెసు రాత్రి ప్రజాపార్టీగా వ్య వ హ రి స్తు న్నారు. ఇది మాతృసంస్థకు ద్రోహముకాదా అనేవారికి వారి నాయకులు ఎందులోవుంటే అదే వారి మాతృసంస్థ అనేజవాబు. ఐతే కాంగ్రెసునుండి చీలిపోకూడదాఅంటే మేము చేసిన నాయకులు మాతో రామంటే వారినాయ కత్వం భ్రష్టత్వం పొందించకుండా మేము పోతామా అంటారు.

వీరుచేసే భగీరథ ప్రయత్నాలకు తూర్పు కృష్ణాజిల్లా ప్రజాపార్టీనాయకులు అడుసుమిల్లి గోపాలకృష్ణయ్య (మాజీ జస్టిసుపార్టీ), అడుసు మిల్లి కుప్పుస్వామి రావు, ఐ. సి. యస్. రామ కృష్ణ సామర్థుల సహకారాలు వుండడమే గాక రెండు తీర్పులుకూడాకూడా ప్రతిపాదించ బడి నట్టూరు. అందులో ఒకటి పశ్చిమకృష్ణ జిల్లా ప్రజాపార్టీ కన్వీనరు, నాయకుడు అయిన కటుంబరావుకట. రెండవ దది తూర్పుకృష్ణ బందరు ఆఫీసుకట.

పరాకటి మంత్రివర్గీయుడు శాసనసభ్యుడు శ్రీమనే రామానుజాచారులు (గూడల వీరరాఘ వర్యా)కు యిచ్చారంటారు. ఎ వ రిం టి కా ల్లి పి లు పు ల కో ఇచ్చారంటారుకొందరు. ఆయన తీవ్రాలోచనలని తిరగనలేకపరమాత్మం నిజం–తీర్పు ఎలాగైనా, అది కాకాని వర్గాన్ని పడగొట్టేందుకు వుపకరిస్తుందేమో!

అధ్యక్షుని ఎన్నికలవరకు రాష్ట్ర కాంగ్రెసు పెత్తనమంతా సంజీవరెడ్డిగారి గు ప్పి లో వుంచే నాగిరెడ్డి భ్రష్టింపించిన పశ్చిమ కృష్ణ జిల్లా మం త్రి వ ర్గీ యు ల కు విశ్వసించి [illegible] కాకాని వర్గమువారు [illegible] రాష్ట్ర కాంగ్రెసు [illegible]

గుర్తించి, చిట్టి, శ్రీమతేలనాయకత్వము పశ్చిమ కృష్ణాజిల్లాను ప్రతిపాదించకపోయేసరికి, వారు కూడా కాకాని, బాపయ్యను దింపడానికి కాంగ్రెసులోనే వుంటున్న ప్రజాపార్టీ వారి లతో చేతులుకలపడానికి సిద్ధమయారు. ఇటు మంత్రివర్గీయులకు అటు ప్రజాపార్టీవారులకు కాంగ్రెసుసంస్థ కన్న తమ పదవీకాంక్షలు, కక్షలే ముఖ్యమయినాయి. వారు కాకాని వర్గ మునకు ఎదురుగా సంయుక్త ప్రతిఘటనకు పూనుకున్నారు. అంతమాత్రంచేత వారు ఏక మయారనుకోవడంకూడా పొరబాటే. కాకాని వర్గమును పదవులనుండి దింపాలనుకున్నంతవరకే వారి ఐక్యలక్ష్యం. అందుకే కొందరు అదును చూచివారి తీర్పులో పూరించేదమంటారు. ఈ విధంగా మంత్రివర్గీయులు, కాంగ్రెసులోనే వుంటున్న ప్రజా పా ర్టీ వా రు లు పగలు కాంగ్రెసు, రాత్రి ప్రజాపార్టీగా వ్యవహరిస్తూ వస్తున్నారు.

జిల్లా కాంగ్రెసు ఎ న్ని క ల లో ఎవరెవరి రంగులు ఎవరెవరి బలాబలాలు తేలిపోవడమే కా క కాంగ్రెసులోనే వేరు పురుగుల్లాగా వుంటూవస్తున్న ప్రజాపార్టీవారులు బయటికి పోవడంకూడా జరుగుతుంది. మంత్రివర్గీయులు చిట్టి, శ్రీమతేలువా ఏంచేయబోతారనేది తేల లేదు?

ఇంతకూ జిల్లా కాంగ్రెసు ఎన్నికలు జరిగే దెప్పుడో?

---

## ప్రకాశంపంతులు ప్రజాపార్టీ

( మొదటి పేజీ కొరవ )

దక్షిణా పథంపల్లిని ఎన్నుకోవడంలో కల్పిత విభేదాలనుగూర్చి ప్రశ్నించారని కూడా అంటారు. ఇంతకూ ఆయుష్షతకిగిచే అడగడా నికి వివరాలేదొరకవా?

టూరిస్టుబంగళా చర్చల్లో ప్రకాశం గారిని బలపరిచేపత్రికలు ప్రశంసవచ్చినపుడు రంగాగారిని నాహిని జమీన్ రైతు బలపర చటంలేదా అని పంతులుపక్షంనారు ఆక్షేపిస్తే కొన్నాళ్లు 'జమీన్ రైతు' తమను బలపర్చినా, యిప్పుడు చేయుడంలేదన్నారట రంగాగారు.

---

తీసుకురావాలంటున్నారట.

\+ \+ \+

దివి తాలూకానుండి గొట్టిపాటి బ్రహ్మయ్య గారికి శాసనసభా సభ్యత్వము యిప్పిస్తామన్న హామీపైనే ఆయన కార్యదర్శిపదవి వదులుకొని ఉపాధ్యక్ష పదవితోనే తృప్తి పడ్డాడట. గొట్టి పాటి వెంకటసుబ్బయ్యగారిని ప్రజాపార్టీ అభ్యర్థి చేయాలని కొందరంటున్నారట.

\+ \+ \+

విజయవాడకు కాంగ్రెసు అభ్యర్థిగా కాశే శ్వరరావుగారికి సంజీవరెడ్డిగారి వాగ్దానమిస్తే, కాశేశ్వరరావును పార్లమెంటుకు పంపి, చిట్టినే సభ్యునుగా చేస్తానని కళా ప్రతిజ్ఞట.

ప్రజాపార్టీ వారు అజ్ఞాతవాసంలోనున్న హరిజనసేవకుడు, కాంగ్రెసు వాది డాక్టరు ఘంటసాల సీతారామశర్మను రంగంలోకి దిం పాలను కొంటున్నారట.

---

## కృష్ణ ఎలక్షన్ కబుర్లు

తూర్పు కృష్ణాలో రణదిస్య నా యు డు గారితోపాటు మరి యిద్దరు వారిసహచరులను

---

# హైదరాబాద్ వృత్తాంతం

* మా విలేకరి *

రాజ బహాదర్ గౌడ్ (కమ్యూనిస్టు నాయ కుడు)తోపాటుగా అరెస్టయిన ఇద్దరు ఖైదులో వుండగానే, అతి విచిత్రమైన పరిస్థితులలో మరణించడం సంభవించిందని తెలియగానే, సర్కారువారు దర్యాప్తుచేయిస్తున్నారు. ఇంత వరకు తమకువచ్చిన రిపోర్టుప్రకారం ప్రభుత్వం వెల్లడిచేసిన వివరమిట్లున్నది:–

'ఖైదులోవున్న ఇద్దరు పరివర్తించి, ఆయుధాలిచ్చెదమనిచెప్పి, పోలీసులను వెంటపెట్టుకుని ఒక స్థలానికివెళ్లినారు. అవతలివారు కాల్చారు. ఈ ఇద్దరికీ గుండ్లుతగిలి, అక్కడే వారు పారి పోయారు. అవతలివారు పోయినతర్వాత, ఆ స్థలంలో ఒక శవం కన్పించింది. అది ఎవరిదైనదీ గుర్తు చిక్కలేదు. సోదాచేయగా అక్కడ సైకిలు, వాల్మయం, మందుగుండుసామాను దొరి కినవి!

♦♦♦ ♦♦♦ ♦♦♦

రాజిరెడ్డి ఏడీ? అని కోర్టులో అతని బంధు వర్గం హెబియస్ కార్పస్ పిటిషన్ ద్వారా అడిగినట్టే. ఏడీ? ఇంకెక్కడున్నాడు? అని సమాధానంవచ్చింది. పోలీసుల కథనం ప్ర కా రం, రహస్య ధుంటుంటూ రెడ్డికి జరిగిన సంఘర్ష ణలో, రెడ్డిని కాల్చేశారు; ఆ సంగతి బంధువు లకు వెంటనే తెలియపరచడమైనది.

♦♦♦ ♦♦♦ ♦♦♦

తనమీద కేసు వివరం చదువుకుని, డిఫెన్సు వాదం తయారుచేసుకోడానికి వీలుగా ఎలక్ట్రిక్ దీపంవుండే సెల్లుగదిలో పెట్టించవలసిం దని కాశిం రజ్వీ కోర్టువారిని కోరినాడు. ఇప్ప డిచ్చే కిరసనాయిల్ దీపం చాలునని కోర్టు వారు సెలవిచ్చారు.

♦♦♦ ♦♦♦ ♦♦♦

మాజీమంత్రుల కేసు ఇంకా జరుగుతున్నది. ఇందులో వెనకటి రాజకీయపు డాక్యుమెంట్లు చాలా కావలెనని బారిస్టర్ పీర్‌భాయ్ మొర్ద్దా యులపక్షాన కోరగా, మామూలు క్రిమినల్ కేసులలో విచారణపొంతకే సేకర్తులకు ఆ కథం గం అంతా అప్రస్తుతం అని అడ్వకేట్ జనరల్ రాజారాం అయ్యర్ సమాధానమిచ్చారు.

♦♦♦ ♦♦♦ ♦♦♦

ఖైదీలమీద నిఘా, కేసులను శ్రీఘ్రతో నడప డం—ఈ రెంటిలో ఇంకా చాలా మరమ్మత్తు లవసరమున్నది, సరైన సాక్ష్యంలేదని. జనం ప్రశ్నించిక పరిశీలనయే క్రిమంగాలేదని జిల్లాలలో కొట్టివేయబడిన కేసులున్నవి.

జైలునుంచి పరారీ ఒక వేడుకగావుండినది కొన్నాళ్లు. వేడుక వాడుకగాకుండా వుండ డానికి జరిగిన ప్రయత్నాలు కొంతవరకు ఫలించినవిగాని, ఇంకా జాగ్రత్త అవసరం.

---

## ఊసుపోక

[ 6 వ పేజీ కొరవ ]

వల్ల - సమస్యలు పెరగడం - అవి మరింతక్లిష్ట పూరితంకావడమూ జరిగిపోతున్నది.

అందుకే బా పూ జీ ఆనాడే అన్నాడు Local Government ఏర్పరచండని...!

అయితే మనవారు వినేస్థోరణిలో లేరు; – ఇప్పటికయినా తెలిసివస్తున్నందుకు సంతో షించాలి—

వంటవాళ్ళు ఎక్కువైతే వంటకం పాడు అవుతుందనే సామెత పూరిచేస్తుట్టిందా?

\+ \+ \+

విశాఖపట్టణం ఉపఎన్నికలో ప్రజాపార్టీ అభ్యర్థి శ్రీ తెన్నేటి విశ్వనాథంగారికి ఎదు రుగా కాంగ్రెసు అభ్యర్థిగానుండుటానికి ఎవరూ ముందుకురావటంలేదట! ఎవర్నినించో పెడదామా? అని రాష్ట్ర కాంగ్రెసు నాయకులు వెదుకుల్లాడుతున్నారట!!

కాంగ్రెసు నాయకులు మనుమంతోకం వెదుకుల్లాడుతూవున్న ఈ విచిత్రపరిస్థితిని చూస్తే ఒకమాట స్మరణకువస్తూవుంది.

స్వర్గీయ సరోజినీనాయుడు, వెనక కాం గ్రెసు ఎన్నికలసమయంలో ప్రజలనుద్దేశిస్తూ ఒకమాటఅన్నది:"Even if it is a mango - stem or a bamboo stick, your duty is only to vote for Congress"

అభ్యర్థి మామిడిమొద్దయినా, వెదురుకర్ర అయినా కాంగ్రెసు అభ్యర్థి కనుక, మనమోటును కాంగ్రెసుకేవేయడం పరమధర్మంగా భావిం చాం.

స్వర్గీయ సరోజినీమాత కవయిత్రి. ఆమె వాక్కుకు ప్రవచనపటుత్వంవుంటుంది కాలోలు ఆవిడ ఆనాడు అన్నమాటలో కొంత సూచా ర్థం, భావిసూచకం ఇమిడిపోయింది–

'మామిడిమొద్ద' కళ్యాణప్రదం; మంగళ సూచకం, శుభకళ్యాణంకోసం. అట్టిభావాన్ని ఈ మామిడిమొద్ద సార్థకమైంది. కాంగ్రెసు అట్టికళ్యాణాన్ని సాధించింది–సరోజినీ మాట ల్లోని మొదటి భావార్థం పూర్తి అయింది–

ఇక రెండోభాగం; భావం:

'వెదురుకర్ర' మనకు అల్లిలాల్లో పెంచి వాపుకు అది మాచ్యమైంది. కనుక దాన్ని మనం గౌరవభావంతో చూడం. మొదటి భావా ర్థాన్ని పూర్తిచేసిన కాంగ్రెసుసంస్థ ఈరెండో భావార్థాన్ని పూర్తిచేయవలసి వున్నదికదా?

నిజంగా అది అట్టి సంపూర్తి చేస్తుంటేమో నకే కాలోలు కాంగ్రెసుమనుచూస్తే కొందరు వెదురుకర్రను చూచినంతగా ఏవగించుకుంటు న్నారు...!

ఇంతకీ, రాబోయే విశాఖ ఎన్నికకోసం కాంగ్రెస్ నాయకులకు ఏ వెదురుకర్ర అయినా దొరుకుతుందా? దొరికితే, అది కాంగ్రెసు పాలిట వెదురుకర్ర అవుతుందా?

స్వర్గీయ సరోజినీ వాక్కుపటుత్వం ఎలా వున్నదో...!!!

---

## ప్రజాపార్టీ వేదిక

( మొదటి పేజీ కొరవ )

కావాలని, అనంతపురం జిల్లా కమిటీకి డబ్బు మంజూరుచేస్తూ మొదలయిన పార్టీనిర్మాణమునకు సంబంధించినతీర్మానాలు ఆమోదించారు.

పాతే కాంగ్రెసు వాదులకు రాజకీయబాధి తులకు గ్రామములను మంజూరు చేయ డంలో వ్యక్తులపరంగా జరిగిన అవకతవకలనుగూర్చి ప్రత్యేక తీర్మానాలుచేసారు.

కార్యవర్గ సమావేశం, తీర్మానాలనుచూస్తే ప్రకాశంగారు ప్రతి తీర్మానం ప్రభుత్వవ్యతిరే కంగా, ఘాటుగా చేయించినట్టుంది. అందుకే వ్యవహార దక్షతగాని రాజకీయుక్తగాని ప్రద ర్శించడం జరగాలేదు.

Editor, Printer & Publisher, N. Sreeramamurthy, Zamin Ryot Power Press, 170, Tipparajuvari St. Nellore